## భారాస ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత



2

TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

బుధవారం జూలై 17,2024




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం జూలై 17,2024 పేజీలు :8 వెల :రూ 6/-

# రైతుల రుణ ఖాతాల్లోకి రేపే మాఫీ సొమ్ము



### రూ. లక్ష వరకు జమ
### పాస్‌పుస్తకం ఆధారంగానే రుణమాఫీ
### కుటుంబ నిర్ధారణకే రేషన్‌కార్డు.. కార్డు లేకున్నా వర్తింపు
### సీఎం రేవంత్ వెల్లడి

**అక్షర విజేత హైదరాబాద్**

రైతు రుణమాఫీ పథకంలో భాగంగా గురువారం సాయంత్రంలోపు రైతుల రుణ ఖాతాల్లో రూ.లక్ష వరకు డబ్బులు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు బ్యాంకర్లకు ఆదేశాలు ఇచ్చింది. అదేరోజు రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబురాలు జరపాలని నిర్ణయించింది. వీటికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు. రాష్ట్రంలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకం ఆధారంగానే రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. కేవలం కుటుంబ వివరాలను గుర్తించడానికి మాత్రమే రేషన్‌కార్డు నిబంధన విధించినట్లు మంగళవారం కలెక్టర్లతో నిర్వహించిన సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రుణమాఫీపై సోమవారం జారీ చేసిన మార్గదర్శకాల్లో.. రేషన్‌కార్డు నిబంధనపై విమర్శలు రావడంతో ముఖ్యమంత్రి తాజాగా స్పష్టత ఇచ్చారు.

**ఇతర ఖాతాల్లో జమ చేయొద్దు..**

“రైతు రుణమాఫీ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్ఠాత్మకం. దీని అమలుపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. ఏ ఒక్క రైతుకూ నష్టం జరగొద్దు. ఈ నెల 18వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా బ్యాంకర్లతో కలెక్టర్లు సమావేశం నిర్వహించాలి. అదేరోజు సాయంత్రం సాయంత్రం 4 గంటలకు రూ.లక్ష వరకు రుణమాఫీ వివరాలు 2 పేజీలో



# జనంలో ఉండండి

### ఆరు గ్యారంటీలు అర్హులందరికి చేరాలి
### లా అండ్ ఆర్డర్ లో రాజీలేదు

- -పథకాలు, కార్యక్రమాలు చివరి లబ్ధిదారు వరకు చేర్చాలి
- -ఆరోగ్యశ్రీకి రేషన్ కార్డులతో ముడి పెట్టొద్దు
- -కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ క్షేత్రస్థాయిలో పర్యటించి.. ప్రజలతో మమేకం కావాలని సూచన

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

పారదర్శకంగా, ప్రజాహితంగా పాలన అందించటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమతుల్యం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్లే కళ్లు, చెవులు అని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలతో పాటు ప్రజాప్రయోజనాలను అర్థం చేసుకొని పనిచేయాలని, మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను చివరి లబ్ధిదారు వరకు చేరవేసే బాధ్యత వారిదేనని చెప్పారు. ఏసీ గదులకే పరిమితం కావొద్దని, క్షేత్రస్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోవాలని అన్నారు. శంకరన్, శ్రీధరన్‌లా సామాన్యులు ఎప్పుడూ గుర్తుపెట్టుకునేలా పనిచేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీకి రేషన్ కార్డుతో లింకు పెట్టొద్దని, ప్రత్యేకంగా ఆరోగ్యశ్రీ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని వివరాలు 2 పేజీలో

# మధ్యంతర సిఫార్సులను అమలు చేశారా?

### లేఖలు రాసినా సమాధానం రాలేదు
### కాళేశ్వరం మరమ్మతులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ లేఖ

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులు, పరీక్షలకు సంబంధించి ఇచ్చిన మధ్యంతర నివేదికలోని సిఫార్సుల అమలు, తదుపరి కార్యాచరణ గురించి తాము లేఖలు రాసినా తెలంగాణ నీటిపారుదల శాఖ పట్టించుకోలేదని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) పేర్కొంది. బోర్‌వెల్ డ్రిల్లింగ్‌లో సమస్యల కారణంగా జియోటెక్నికల్ పరీక్షలకు ప్రత్యామ్నాయం చూపడానికి మరింత సమాచారం కోరింది. తాము తాజాగా కోరిన సమాచారాన్ని ఇచ్చిన తర్వాత ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీతో నీటిపారుదల శాఖ అధికారుల సమావేశానికి తేదీని నిర్ణయిస్తామని తెలిపింది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో జియోటెక్నికల్ ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా బోర్‌వెల్ డేటా కోసం డ్రిల్లింగ్ చేపట్టగా లోపలి నుంచి ఇసుక, నీరు రావడంతో పరీక్షలు నిలిపివేసి ప్రత్యామ్నాయం చూపాలని కోరుతూ రాష్ట్ర డ్యాం సేఫ్టీ అథారిటీ ఛైర్మన్, ఓ అండ్ ఎం ఇంజినీర్ ఇన్ చీఫ్.. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీకి లేఖ రాశారు. దీనిపై అథారిటీ సభ్యకార్యదర్శి అమితాబ్ మీనా స్పందించి మంగళవారం సమాధానమిచ్చారు. ఈ లేఖలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. వర్షాకాలం ప్రారంభంలోగా చేయాల్సిన తాత్కాలిక మరమ్మతు పనులు, ఇన్వెస్టిగేషన్స్‌పై ఎన్డీఎస్ఏ సిఫార్సులను మే 1న రాష్ట్ర నీటిపారుదల శాఖకు పంపాం. దీనిపై మే 13న, జూన్ 25న నీటిపారుదల శాఖ కార్యదర్శికి ఎన్డీఎస్ఏ లేఖలు రాసింది. తీసుకొన్న చర్యలు, నిపుణుల కమిటీ సిఫార్సుల అమలుకు భవిష్యత్తు కార్యాచరణను తెలపాలని కోరింది. ఇదే అంశాన్ని జులై 11న మళ్లీ గుర్తుచేసింది. అయినా అమలుకు సంబంధించిన నివేదికను కానీ, తీసుకొన్న మధ్యంతర చర్యల గురించి కానీ, ఇన్వెస్టిగేషన్స్‌కు సంబంధించి, మూడు బ్యారేజీల భవిష్యత్తు



కార్యాచరణ గురించి కానీ నీటిపారుదల శాఖ ఏమీ చెప్పలేదు. జులై 5న రాసిన లేఖలో.. అన్నారం బ్యారేజీ రాఫ్ట్‌లో బోర్‌వెల్ డ్రిల్లింగ్ చేసేటప్పుడు నీరు, ఇసుక ఎక్కువగా రావడం గుర్తించి పరీక్షలు నిలుపుదల చేశామని, జియోటెక్నికల్ ఇన్వెస్టిగేషన్‌కు ప్రత్యామ్నాయం చూపమని కోరారు. ఈ అంశాన్ని కమిటీ పరిశీలించింది. కారణాలను విశ్లేషించి ప్రత్యామ్నాయం సూచించడానికి నీటిపారుదల శాఖ ఇచ్చిన వివరాలు ఏ మాత్రం సరిపోవు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో ఎన్ని బోర్‌వెల్ డ్రిల్లింగులు జరిగాయి? ఏ రోజు చేశారు? ఆ సమయంలో బ్యారేజీ ఎగువన, దిగువన నీటిమట్టాలు ఏంటి? రాఫ్ట్‌లో డ్రిల్ చేసేటప్పుడు ఏం గుర్తించారు? కట్ ఆఫ్ ఎగువన, దిగువన రాఫ్ట్‌తో జాయింట్ వద్ద ఏం గుర్తించారు? తదితర కీలకమైన వివరాలు పంపలేదు. ఎదుర్కొన్న సమస్యలపై సమగ్రంగా నోట్ పంపగలరు. వర్షాకాలం ప్రారంభానికి ముందు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో చేయాల్సిన పనులపై చేసిన సిఫార్సులు ఏమేరకు అమలు జరిగాయి? సీడబ్ల్యూపీఆర్ఎస్ అభిప్రాయమేంటి తదితర వివరాలతో నివేదిక పంపగలరు. మూడు బ్యారేజీలకు సంబంధించి తీసుకొన్న చర్యలను ఫొటోలతో సహా పంపడంతోపాటు మిగిలిన వివరాలు 2 పేజీలో

# అంగన్‌వాడీలకు తీపికబురు

### టీచర్లకు రూ.2 లక్షలు, ఆయాలకు రూ.లక్ష రిటైర్మెంట్ ప్రయోజనాలు: మంత్రి సీతక్క

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. పదవీ విరమణ పొందే అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, ఆయాలకు రూ.లక్ష చొప్పున పదవీవిరమణ ప్రయోజనాలు కల్పిస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు. హైదరాబాద్ జిల్లా రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్‌హిల్స్ ఎన్ఎస్‌బీనగర్ అంగన్‌వాడీ కేంద్రం వద్ద మంగళవారం నిర్వహించిన ‘అమ్మమాట – అంగన్‌వాడీ బాట’ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. రెండుమూడు రోజుల్లోనే దీనిపై జీవో ఇచ్చి మాట



నిలబెట్టుకుంటామన్నారు. అమ్మమాట– అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులతో సీతక్క మొక్కలు నాటించారు.

# తెలంగాణలో నేడు భారీ.. రేపటి నుంచి అతి భారీ వర్షాలు

**అక్షర విజేత హైదరాబాద్**

రాష్ట్రంలో బుధవారం భారీగా, గురువారం నుంచి మూడు రోజులపాటు భారీ నుంచి అతి భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్ రంగు హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వివరాలు 2 పేజీలో





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
ప్రాంతీయం
అక్షర విజేత
బుధవారం జూలై 17,2024

# ప్రజాహిత పాలనే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**



వారధులు, సారథులు మీరే

"జిల్లాస్థాయిలో ప్రభుత్వానికి వారధులు, సారథులు మీరే(కలెక్టర్లే). ఏ జిల్లాలో పనిచేసినా.. అక్కడి ప్రజల మదిలో చెరగని ముద్ర వేయాలి. ఇటీవల ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి.. బదిలీలు చేశాం. కొన్నిచోట్ల వారు బదిలీపై వెళుతుంటే విద్యార్థులు అడ్డుపడి.. కన్నీళ్లు పెట్టుకున్నారు. జిల్లాల్లో కలెక్టర్లు బదిలీ అయినా ప్రజల నుంచి అలాంటి స్పందన వచ్చేలా పనితీరు ఉండాలి. వివిధ రాష్ట్రాలు, సంస్కృతుల నుంచి వచ్చిన ఐఏఎస్ అధికారులు విధి నిర్వహణలో భాగంగా ఇక్కడి భాష నేర్చుకోవడంతో పాటు తెలంగాణ సంస్కృతిలో భాగస్వాములు కావాలి. తమ సొంత రాష్ట్రంలా భావించి పనిచేయాలి. క్షేత్రస్థాయి తనిఖీలకు వెళ్లినప్పుడు ప్రజలతో మమేకం కావాలి. చిన్న, చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి. పాఠశాలలు, హాస్టళ్లు, ఆసుపత్రుల ద్వారా ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి పేద విద్యార్థిపై ప్రతినెలా రూ.85 వేలు ఖర్చు చేస్తోంది. అందుకే ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను పర్యవేక్షించే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలి.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

కలెక్టరేట్లలో ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. జిల్లాస్థాయిలో పరిష్కారమైతే.. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు వచ్చే అర్జీల సంఖ్య తగ్గిపోతుంది. అదే మీ పనితీరుకు అద్దం పడుతుంది. గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), మహాలక్ష్మిలోని రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులెవరికైనా అందకపోతే.. వారి వివరాలు సరిచేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో ప్రజాపాలన సేవాకేంద్రాలు పనిచేసేలా చూడాలి. అవసరమైతే ప్రజావాణి జరిగే రోజున కలెక్టరేట్లలోనూ సేవాకేంద్రం ఏర్పాటు చేయాలి.

ఆగస్టు 15లోగా ధరణి సమస్యల పరిష్కారం

ధరణి సమస్యల పరిష్కారానికి మార్చి 1 నుంచి 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఇప్పటివరకు 1,61,760 దరఖాస్తులను ప్రభుత్వం పరిష్కరించింది. కొత్తగా 1,15,308 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను అధికారులు తిరస్కరిస్తే అందుకు కారణాన్ని కూడా తప్పకుండా నమోదు చేసేలా చర్యలు చేపట్టాలి. ఆగస్టు 15లోగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలి. అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి.

గ్రామీణ ప్రాంత వైద్యులకు పారితోషికం

గ్రామాల్లో వైద్య సేవలందించే ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి.. సర్టిఫికెట్లు అందించాలన్న డిమాండ్ ఉంది. దీనిపై అధ్యయనం చేసి అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వైద్యులకు పారితోషికం అందించి ప్రోత్సహించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి పడక(బెడ్)కు ఒక సీరియల్ నంబర్ ఉండాలి. గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్యసదుపాయం అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. పరిశ్రమల నుంచి సీఎస్ఆర్ నిధులు తీసుకోవాలి.

పోడు భూముల్లో పండ్ల తోటల పెంపకం

డ్రోన్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించి చెట్లు లేని అటవీ భూములను గుర్తించాలి. ఆ ప్రాంతాల్లో పండ్ల మొక్కలు నాటాలి. వాటిని సంరక్షించే బాధ్యత గిరిజనులకు అప్పగించాలి. పూర్తి పర్యవేక్షణ బాధ్యత అటవీశాఖదే. ఎన్టీఆర్ హయాంలో అమలు చేసిన చెట్టు-పట్టా విధానాన్ని పరిశీలించాలి. వనమహోత్సవంలో ఉపయోగకరమైన మొక్కలు మాత్రమే నాటాలి. వికారాబాద్ అడవుల్లో ఎకో టూరిజం అభివృద్ధి చేయాలి. పోడు భూముల్లో పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం అందించాలి" అని సీఎం ఆదేశించారు.

మహిళా సంఘాలకు అద్దె బస్సులు!

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పం. మహిళా స్వయం సహాయక సంఘాల్లో 64 లక్షల మంది సభ్యులున్నారు. కోటి మందిని సభ్యులుగా చేర్చేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందించే లక్ష్యంతో పనిచేయాలి. మహిళా సంఘాల కార్యకలాపాలకు, వ్యాపారాలకు మీ(కలెక్టర్ల) వినూత్న ఆలోచనలు కూడా జోడించాలి. ఆర్టీసీలో కొత్తగా అవసరమయ్యే అద్దె బస్సులు మహిళా సంఘాలకు కేటాయించే అంశాన్ని పరిశీలించాలి.

పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి: భట్టి

కలెక్టర్ల సదస్సులో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. "ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య కలెక్టర్లు సంధానకర్తలుగా ఉండాలి. కొత్త ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలు కొన్ని జిల్లాల్లో కింది స్థాయి వరకు వెళ్లడం లేదని రైతుభరోసా కార్యక్రమంలో భాగంగా మేము జిల్లాలకు వెళ్లినప్పుడు అర్థమవుతోంది. అర్హులందరికీ అన్నీ అందేలా చూడాలి. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు విస్తృతంగా క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తే పలు సమస్యలు అక్కడికక్కడే పరిష్కారమవుతాయి" అని అన్నారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, అన్ని శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీపడొద్దని పోలీసు అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. డీజీపీ నుంచి కానిస్టేబుల్ వరకు ఫిజికల్ పోలీసింగ్ నిర్వహించాలని.. కమిషనర్లు, ఎస్పీలు మొదలు ఎస్‌హెచ్‌వోల వరకు క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలని.. రహదారులపై పోలీసులు కనిపించాలని స్పష్టం చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులతోనే తప్ప నేరగాళ్లతో కాదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో పబ్బులకు టైమింగ్స్ విధించవచ్చుని, అయితే ఆంక్షల పేరుతో రాత్రివేళల్లో స్ట్రీట్‌ఫుడ్ విక్రయించేవారిని ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. ఐటీ ఉద్యోగులు రాత్రివేళల్లో పనిచేయాల్సి ఉంటుందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. మంగళవారం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన సదస్సులో సీఎం మాట్లాడారు. "అన్ని అంశాల్లోనూ కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలి. శాంతిభద్రతలపై పోలీసు ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలి. నేరాల శాతాలు, నిరోధక చర్యలను గణాంకాలు సహా మీడియాకు వెల్లడించాలి. హైదరాబాద్ నగర శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలి. మానవ అక్రమ రవాణా నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతి కమిటీలను పునరుద్ధరించాలి. డ్రంకెన్ డ్రైవ్‌తో పాటు డ్రైవ్ ఆన్ డ్రగ్స్ కూడా నిర్వహించాలి. డ్రగ్స్ నియంత్రణకు పోలీస్, ఎక్సైజ్, టీజీ న్యాబ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి. డ్రగ్స్ కేసుల్లో పట్టుపడుతున్న విదేశీయులు రాష్ట్రానికి ఎందుకు వస్తున్నారు.. ఏం చేస్తున్నారో దృష్టి సారించాలి. డ్రగ్స్‌తో పట్టుపడినవారిని డీఅడిక్షన్ కేంద్రాలకు తరలించాలి. ఇందుకోసం చర్లపల్లి ఓపెన్‌ఎయిర్ జైలులో కొంత భాగాన్ని వినియోగించుకోవాలి" అని సీఎం సూచించారు. జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, శ్రీధర్‌బాబు తదితరులు

తొమ్మిది గంటలపాటు సమావేశం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం సచివాలయంలో కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన సదస్సు తొమ్మిది గంటలపాటు సాగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తిస్థాయిలో జరిగిన తొలి సదస్సు ఇదే. ఉదయం 10 గంటలకు మొదలైన సమావేశాన్ని రెండు సెషన్లుగా రాత్రి 8 గంటల వరకు నిర్వహించారు. ఉదయం పూట కలెక్టర్లతో.. మధ్యాహ్నం నుంచి కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం జరిగింది. మధ్యలో గంట విరామం ఇచ్చారు. ఈ సందర్భంగా కీలక అంశాలపై కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు మాట్లాడారు. కలెక్టర్లతోనూ మాట్లాడించారు. కల్తీ పురుగు మందులు, ఎరువులు, విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. "రాష్ట్రానికి అవసరమైన ఎరువులు, యూరియా సిద్ధంగా ఉన్నాయి. సరఫరాలో సమస్యలు తలెత్తకుండా ముందుగానే కలెక్టర్లు జాగ్రత్త వహించాలి. కొన్నిసార్లు కృత్రిమ కొరత సృష్టించి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్రయత్నం చేస్తారు. అటువంటివి జరగకుండా జాగ్రత్త పడాలి" అని తుమ్మల హెచ్చరించారు.

కలెక్టర్ల సదస్సులో సీఎం సూచనలు

జిల్లాల్లో ఉన్న వనరులు, పరిస్థితుల ఆధారంగా ప్రతి కలెక్టర్ ఒక్కో ప్రత్యేక(ఫ్లాగ్‌షిప్) కార్యక్రమానికి రూపకల్పన చేసి అమలు చేయాలి. ఆయా కార్యక్రమాలపై కలెక్టర్ల ముద్ర స్పష్టంగా ఉండాలి.

ఆరు గ్యారంటీల అమలును కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలి. జాతీయ రహదారులకు భూసేకరణలో జాప్యం జరుగుతుండడంతో నిర్మాణ వ్యయం పెరుగుతోంది. భూసేకరణలో వేగం పెంచాలి.

జిల్లా, ఇన్‌ఛార్జి మంత్రుల కార్యక్రమాలకు తగిన ఏర్పాట్లు చేయాలి.

వికారాబాద్ హవా.. టీబీకా దవా (వికారాబాద్ గాలి.. టీబీకి మందు) అనే నానుడి ఉంది. ఇప్పుడు వికారాబాద్ అటవీ ప్రాంతం చాలా ఖాళీగా ఉంది. అక్కడ గతంలోలా ఔషధ మొక్కలు నాటించాలి.

పులుల సఫారీ సందర్శనకు తెలంగాణ నుంచి పెద్దసంఖ్యలో పర్యాటకులు మహారాష్ట్రలోని తాడోబా అటవీ ప్రాంతానికి వెళ్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో వాటికి అవసరమైన ఆవాసం, నీటి సౌకర్యం కల్పిస్తే అటవీ పర్యాటకం పెంపొందించవచ్చు. కలెక్టర్లు నెలకోసారి అటవీ ప్రాంతాల్లో పర్యటించాలి.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతిగృహాలు ఒకేచోట ఉండేందుకు వీలుగా ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. ఆయా నియోజకవర్గాల్లో రహదారులకు అనుసంధానంగా ఉండే గ్రామాలు, పట్టణాల్లో స్థలాలు ఎంపిక చేస్తే వెంటనే నిధులు విడుదల చేస్తాం. రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు(ఏటీసీ)గా అప్‌గ్రేడ్ చేస్తున్నాం. కలెక్టర్లు తమ పరిధిలోని ఐటీఐలను సందర్శించి ఏటీసీలుగా మార్చే ప్రక్రియను పరిశీలించాలి. ప్రస్తుతం ఉన్న ఐటీఐల్లో స్థలం సరిపోకపోతే ప్రత్యామ్నాయ స్థలం ఎంపిక చేసుకోవాలి.

పాఠశాలలను కలెక్టర్లు తరచూ తనిఖీ చేయాలి. అక్కడి సమస్యలను పరిష్కరించాలి. మధ్యాహ్న భోజనం మరింత మెరుగ్గా అందించేందుకు హరేకృష్ణ మూవ్‌మెంట్ వంటి సంస్థల సహకారం తీసుకునే అంశంపై అధ్యయనం చేయాలి.

## రైతుల రుణ ఖాతాల్లోకి రేపే మాఫీ సొమ్ము

మొదటిపేజీ తరువాయి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

రాష్ట్రంలో 90 లక్షల రేషన్‌కార్డులు ఉండగా.. 70 లక్షల మంది రైతులకు రుణాలున్నాయి. వీరిలో 6.36 లక్షల మందికి రేషన్‌కార్డులు లేవు. వారికీ రుణమాఫీ వర్తిస్తుంది. రేషన్‌కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వం.

రుణమాఫీ జరిగే రైతులను రైతువేదికల వద్దకు తీసుకొచ్చి.. ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు వారితో ఆ సంతోషం పంచుకోవాలి. రైతు రుణమాఫీకి సంబంధించి సచివాలయంలో రెండు ఉమ్మడి జిల్లాలకు ఒక ఉన్నతాధికారిని అందుబాటులో ఉంచుతాం. కలెక్టర్లకు ఏవైనా సందేహాలు వస్తే వారితో సంప్రదించి నివృత్తి చేసుకోవాలి

ఇతర ఖాతాల్లో జమ చేయొద్దు..

"రైతు రుణమాఫీ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్ఠాత్మకం. దీని అమలుపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. ఏ ఒక్క రైతుకూ నష్టం జరగొద్దు. ఈ నెల 18వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా బ్యాంకర్లతో కలెక్టర్లు సమావేశం నిర్వహించాలి. అదేరోజు సాయంత్రం సాయంత్రం 4 గంటలకు రూ.లక్ష వరకు రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయి. ప్రభుత్వం విడుదల చేసే నిధులను రైతు రుణమాఫీకే వాడాలి. వ్యక్తిగత, ఇతర రుణాల మాఫీకి వినియోగించవద్దు. గతంలో కొందరు బ్యాంకర్లు ఇలా చేస్తే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మేమూ ఇప్పుడు అలాగే చేస్తాం" అని సీఎం పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు తయారు చేసే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ల సదస్సులో ఆయన ఆదేశించారు.

## భారాస ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత

మొదటిపేజీ తరువాయి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

దిల్లీ: మద్యం విధానం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం తిహాడ్ జైలులో ఉన్న భారాస ఎమ్మెల్సీ కవిత అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను దిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆస్పత్రి (%ణణఖ ఎశేంజూఙ్ఖశ్రీ%)కి తరలించి చికిత్స అందించారు. జ్వరం, గైనిక్ సమస్యలతో బాధపడుతుండటంతో ఆమెను మంగళవారం సాయంత్రం ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు వెల్లడించారు. వైద్య పరీక్షల అనంతరం తిరిగి జైలుకు తీసుకొచ్చినట్లు తెలిపారు. దిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 15న ఈడీ అధికారులు కవితను అరెస్టు చేశారు. ఆ తర్వాత ఏప్రిల్ 11న సీబీఐ అధికారులు ఆమెను జైలులోనే అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దీంతో దాదాపు నాలుగు నెలలుగా కవిత జైలులోనే ఉన్నారు.

## మధ్యంతర సిఫార్సులను అమలు చేశారా?

మొదటిపేజీ తరువాయి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**



"వర్షాకాలం ప్రారంభంలోగా చేయాల్సిన తాత్కాలిక మరమ్మతు పనులు, ఇన్వెస్టిగేషన్స్‌పై ఎన్డీఎస్ఏ సిఫార్సులను మే 1న రాష్ట్ర నీటిపారుదల శాఖకు పంపాం. దీనిపై మే 13న, జూన్ 25న నీటిపారుదల శాఖ కార్యదర్శికి ఎన్డీఎస్ఏ లేఖలు రాసింది. తీసుకొన్న చర్యలు, నిపుణుల కమిటీ సిఫార్సుల అమలుకు భవిష్యత్తు కార్యాచరణను తెలపాలని కోరింది. ఇదే అంశాన్ని జులై 11న మళ్లీ గుర్తుచేసింది. అయినా అమలుకు సంబంధించిన నివేదికను కానీ, తీసుకొన్న మధ్యంతర చర్యల గురించి కానీ, ఇన్వెస్టిగేషన్స్‌కు సంబంధించి, మూడు బ్యారేజీల భవిష్యత్తు కార్యాచరణ గురించి కానీ నీటిపారుదల శాఖ ఏమీ చెప్పలేదు. జులై 5న రాసిన లేఖలో.. అన్నారం బ్యారేజీ రాఫ్ట్‌లో బోర్‌వెల్ డ్రిల్లింగ్ చేసేటప్పుడు నీరు, ఇసుక ఎక్కువగా రావడం గుర్తించి పరీక్షలు నిలుపుదల చేశామని, జియోటెక్నికల్ ఇన్వెస్టిగేషన్‌కు ప్రత్యామ్నాయం చూపమని కోరారు. ఈ అంశాన్ని కమిటీ పరిశీలించింది. కారణాలను విశ్లేషించి ప్రత్యామ్నాయం సూచించడానికి నీటిపారుదల శాఖ ఇచ్చిన వివరాలు ఏ మాత్రం సరిపోవు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో ఎన్ని బోర్‌వెల్ డ్రిల్లింగులు జరిగాయి? ఏ రోజు చేశారు? ఆ సమయంలో బ్యారేజీ ఎగువన, దిగువన నీటిమట్టాలు ఏంటి? రాఫ్ట్‌లో డ్రిల్ చేసేటప్పుడు ఏం గుర్తించారు? కట్ ఆఫ్ ఎగువన, దిగువన రాఫ్ట్‌తో జాయింట్ వద్ద ఏం గుర్తించారు? తదితర కీలకమైన వివరాలు పంపలేదు. ఎదుర్కొన్న సమస్యలపై సమగ్రంగా నోట్ పంపగలరు. వర్షాకాలం ప్రారంభానికి ముందు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో చేయాల్సిన పనులపై చేసిన సిఫార్సులు ఏమేరకు అమలు జరిగాయి? సీడబ్ల్యూపీఆర్ఎస్ అభిప్రాయమేంటి తదితర వివరాలతో నివేదిక పంపగలరు. మూడు బ్యారేజీలకు సంబంధించి తీసుకొన్న చర్యలను ఫొటోలతో సహా పంపడంతోపాటు మిగిలిన పని వివరాలు పొందుపరచాలి. ఇన్వెస్టిగేషన్స్‌పై నివేదిక పంపడంతోపాటు బోర్‌వెల్ డ్రిల్లింగ్‌కు సంబంధించి తాము అడిగిన వివరాలన్నింటినీ 17వ తేదీలోగా పంపాలి.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION
విజేత
బుధవారం జూలై 17,2024

## బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారికి సారెను అందజేసిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు



అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర

నిర్మల్ జిల్లా :-బాసర మండల కేంద్రంలో మంగళవారం బాసర ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన సరస్వతి,మహాలక్ష్మి,మహాకాళి ముగ్గురు అమ్మవార్లకు పుట్టింటి సారెను అందజేసి బోనాలు సమర్పించారు.ఆషాడ మాసం సందర్భంగా వేకువ జామున ఆలయ అర్చకులు వేదమంత్రోచరణాల మధ్య అమ్మవారికి అభిషేకం,అర్చన, సరస్వతి పూజ, గణపతి విశేష పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బాసర మీడియా తరపున అమ్మవారికి ఓడిబియ్యం పోసి మొక్కులను చెల్లించుకున్నారు.ఈ వర్షాకాలంలో మంచి వర్షాలు పడి గ్రామం పాడి పంటలతో,గ్రామ ప్రజలుఆయురారోగ్యాలతో పాటు సుఖఃసంతోషాలతో ఉండాలని అమ్మవార్లను వేడుకున్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్.సి సెల్ రాష్ట్ర కన్వీనర్ గా ఆకారం రమేష్.



అక్షర విజేత మందమర్రి

మందమర్రి పట్టణానికి చెందిన ఆకారం రమేష్ ని కాంగ్రెస్ పార్టీ ఎస్.సి సెల్ రాష్ట్ర కన్వీనర్ గా రాష్ట్ర ఎస్.సి సెల్ చైర్మన్ నాగరి ప్రీతమ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది, చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి . ఈ నియామక పత్రాన్ని ఆకారం రమేష్ కి అందచేయడం జరిగింది. రమేష్ గత 20 సంవత్సరాల నుండి ఎన్.ఎస్.యూ.ఐ పట్టణ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయిలో చురుగ్గా పని చేసారు, అతని సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం రాష్ట్ర ఎస్.సి సెల్ కన్వినర్ బాధ్యత ను అప్పగించింది.. ఈ సందర్భంగా ఆకారం రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం ఎల్లపుడు కృషి చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, స్థానిక ఎమ్మెల్యే మరియు ఎం.పి .సహకారం తో దళితుల ఉన్నతికై తన వంతు కృషి చేస్తానని ఆకారం రమేష్ అన్నారు. నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన, పెద్దపల్లి ఎం.పి గడ్డం వంశీ కృష్ణ. చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమృద్ధిగా వర్షాలు కురవాలి పాఠశాల కరస్పాండెంట్ నరేష్



అక్షరవిజేత, ముస్తాబాద్

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలో రాఘవేంద్ర పాఠశాల కరస్పాండెంట్ నరేష్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమానికి అయ్యప్ప ఆలయ వ్యవస్థాపకులు రాజు గురు స్వామి ముఖ్యఅతిథిగా విచ్చేసి పాఠశాల ఆవరణలో రాజు గురు స్వామి విద్యార్థులు కలిసి మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల అధ్యాపక బృందం రాజు గురు స్వామిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాలు సమృద్ధిగా కురవాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నరేష్, ప్రధాన ఉపాధ్యాయురాలు మంజుల, పద్మ, అపర్ణ, భాను, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చదివిన పాఠశాలకు మహర్దశ..

### -రాజ్య భవనం తలపించేలా సీఎం చదివిన బడి..
### -బడి భవన నిర్మాణం కోసం 160 కోట్లు.
### ఎమ్మెల్యే మెగా రెడ్డి

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువుకున్న విషయం అందరికి తెలిసిందే. విద్యకు మారుపేరుగా వనపర్తి భవిష్యత్ లో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండేందుకు సీఎం చదివిన పాఠశాల రూపు రేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవను చూపుతున్నారు. అందులో భాగంగా వనపర్తి బాలుర పాఠశాలలో నూతన నిర్మాణాలు చేపట్టేందుకు రూ.160 కోట్లతో ప్రతిపాదనలను ఎమ్మెల్యే తయారు చేశారు.ఈ నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మేఘారెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. వనపర్తి నియోజకవర్గం అభివృద్ధిపై నిరంతరాయంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యేను అభినందించారు. అధునాతన అంగులతో పాఠశాలను ఏర్పాటు చేసేందుకు రూపొందించిన రూ.160 కోట్ల ప్రతిపాదనకు సీఎం రేవంత్ రెడ్డి



సానుకూలంగా స్పందించి వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు.

# చైర్మన్ హొదాలో తొలిసారిగా రాయల ఖమ్మం రాక..

### ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు..
### పైనంపల్లి నుంచి ఖమ్మం వరకు భారీ ర్యాలీ..
### గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తెస్తా..రాయల నాగేశ్వరరావు

అక్షర విజేత నేలకొండపల్లి

......రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ హొదాలో తొలి సారిగా ఖమ్మం వస్తున్న రాయల నాగేశ్వరరావు కు జిల్లా సరిహద్దు నేలకొండపల్లి మండలం పైనంపల్లి వద్ద కాంగ్రెస్ శ్రేణులు గజ మాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తీచుకొస్తా అన్నారు.తనపై నమ్మకం ఉంచి నాకు పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు జిల్లా మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను రైతు బిడ్డగా రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. మరిన్ని నూతన గిడ్డంగులు నిర్మించేందుకు కృషి చేస్తానని రాయల నాగేశ్వరరావు అన్నారు. అనంతరం భారీ బైక్ ర్యాలీతో నేలకొండపల్లి మీదుగా ముదిగొండ మండలం వెంకటాపురం లోని పంక్షన్ హాల్ కు చేరుకున్నారు. అక్కడ తన మాతృ మూర్తి రాయల కమలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఖమ్మం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి రెడ్డి భవన్ కు చేరుకున్న రాయల..అక్కడ కొద్దిసేపు కార్యకర్తలతో ముచ్చటించారు. అక్కడ నుంచి మామిళ్లగూడెం లోని వివిసి పంక్షన్ హాల్లో బంధు, మిత్రులు ఏర్పాటు చేసిన





అభినందన సభలో రాయల పాల్గొన్నారు...

# తీరనున్న పల్లె ప్రజల రవాణా కష్టాలు

### -నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు
### -పల్లె పల్లెకు పల్లె వెలుగులు.
### -వనపర్తి 35 కొత్త బస్సుల మంజూరు.
### -రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రతిపాదనలు అందించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి
### -సానుకూలంగా స్పందించిన మంత్రి.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి తీరనున్న పల్లె ప్రజల రవాణా కష్టాలు ఎట్టకేలకు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గ పల్లె ప్రజల రవాణా కష్టాలు తీరనున్నాయి.పల్లె ప్రజల రవాణా కష్టాలను, విద్యార్థుల ఇబ్బందులను, మహిళల అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకున్న ఎమ్మెల్యే వనపర్తి నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సును నడపాలన్న సంకల్పంతో ఆర్టీసీ బస్సులు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించారు.వనపర్తి జిల్లా కేంద్రంలో సిటీ బస్ ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి నర్సింగయ్య పల్లి వరకు రాజనగరం నుంచి వనపర్తి బస్టాండ్ రాజపేట నాగవరం అంబేద్కర్ చౌరస్తా (పానుగల్ చౌరస్తా) మెట్టుపల్లి వనపర్తి జిల్లా కేంద్రం నుంచి దత్తాయిపల్లి చందాపూర్.కందిరీగ తండా, నాగమ్మ తండా కాశీంనగర్,జయన్న తిరుమలాపూర్, మున్ననూర్, అప్పయ్ పల్లి గుంత తండా కీరియతాండ వనపర్తి వనపర్తి జిల్లా కేంద్రం నుంచి పెద్దగూడెం కడుకుంట్ల మెంటేపల్లి వనపర్తి. వనపర్తి జిల్లా కేంద్రం నుంచి పెద్దమందడి , జగత్పల్లి మణిగిల్ల, పెద్దమందడి అల్వాల మంగంపల్లి సోలిపురం, చిన్న మందడి ముందర తండా పామిరెడ్డిపల్లి బలిజపల్లి అంకుర్ వెంకటాపురం చిట్యాల వనపర్తి కొత్తకోట చిలకటోన్ పల్లి,కన్మనూర్లి బలిదుపల్లి, వెల్టూర్, గట్ల ఖానాపురం, మంగంపల్లి, అమ్మపల్లి, మద్దిగట్ల మోజర్ల ,కొత్తకోట ఖిల్లా గణపురం మండల కేంద్రం నుంచి మల్కాపురం, మానాజీపేట, ఉప్పరపల్లి, డీకే తాండ, షాపూర్, ఘనపురం పర్వతాపూర్, కమలుద్దిన్పూర్, వెంకటాంపల్లి, తిరుమలయ్య పల్లి, అల్లమాయపల్లి, మల్కు మియాన్ పల్లి, అప్పారెడ్డిపల్లి, మామిడిమాడ, వెనికి తాండ, సల్కెలాపూర్, వెల్కిచర్ల గ్రామాలకులిబిగోపాల్పేట మండల కేంద్రం నుంచి గోపాల్పేట పోలికే పహాడ్ తూడుకుర్తి తలుపునూర్ రేవల్లి కేశంపేట, తండా, పాత తాండ కొత్త తండా చాకలి పల్లి ఏదుట్ల గోపాల్పేట గ్రామాలకు గోపాల్పేట మండల కేంద్రం నుంచి గోపాల్పేట ఏదుట్ల కేశంపేట చెన్నారం గొల్లపల్లి చీర్కపల్లి గాంధీనగర్ ఏదుల



అనంతపూర్ గోపాల్పేట వనపర్తి జిల్లా కేంద్రం నుంచి అప్పయ్యపల్లి మున్ననూరు జయన్న తిరుమలాపూర్ రేమద్దుల కు షటిల్ బస్ ఏర్పాటు పెబ్బేర్ మండల కేంద్రం నుంచి తోమాలపల్లి శాఖాపూర్ రామమ్మపేట రాంపురం పెబ్బేరులిబి పెబ్బేరు మండల కేంద్రం నుంచి కంచిరావుపల్లి, తండా, కంబల్లాపురం శ్రీరంగాపురం ,పెబ్బేరు.పెబ్బేరు మండల కేంద్రం నుంచి రంగాపురం జనంపల్లి మునగమానుదిన్నె పెంచికలపాడు ఈర్లదిన్నె బూడిదపాడు పాత సుగురు కొత్త సుగురు భూనాదిపురం రంగాపురం పెబ్బేరు మండల కేంద్రం నుంచి కిష్టారెడ్డిపేట ( చెలిమిళ్ళ) వెంకటాపురం పాత పల్లి అయ్యావారిపల్లి గుమ్మడం, తాండ, యాపర్ల ,పెబ్బేర్ వనపర్తి జిల్లా కేంద్రం నుంచి నాగర్ కర్నూల్ వయా చాకల్ పల్లి. వనపర్తి నియోజకవర్గ ప్రజల అవసరార్థం వివిధ పుణ్యక్షేత్రాల సందర్శనార్థమై వనపర్తి జిల్లా కేంద్రం నుంచి యాదగిరిగుట్ట భద్రాచలం వేములవాడ తిరుపతి శ్రీశైలం మంత్రాలయం, పుట్టపర్తి, అరుణాచలం పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు వనపర్తి జిల్లా కేంద్రం నుంచి కర్నూల్, బెంగళూరు, విజయవాడ నెల్లూరు చెన్నై పూణే ముంబై ప్రధాన నగరాలకు రవాణా సౌకర్యం కోసం బస్సులను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బస్సులు నడవాలన్నా సంకల్పంతో ప్రత్యేకమైన రోడ్లను రూపొందించి ఆ రూట్లల్లో బస్సులు నడిపేందుకు కొత్త బస్సులను మంజూరు చేయాలని కోరుతూ వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని కలిసి ప్రతిపాదనలు అందజేయడం నియోజకవర్గ ప్రజల ఇబ్బందుల పరిష్కారంపై ఆయనకున్న నిబద్ధతను చాటుకున్నారు.

విజేత
బుధవారం జులై 17,2024
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION


## ఎమ్మెల్యే వంశీకృష్ణ కు నామినేటెడ్ కాదు మంత్రి పదవి ఇవ్వాలి

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ డిమాండ్



అక్షర విజేత:అచ్చంపేట

అచ్చంపేట ఎంఎల్ఏ డాక్టర్ వంశీకృష్ణ కి నామినేటెడ్ కాదు మంత్రి పదవే ఇవ్వాలి అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ డాక్టర్ వంశీకృష్ణ డిసిసి అధ్యక్షులు గా రెండు సార్లు దిగ్విజయంగా కొనసాగుతూ. రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నిరంతరం కృషి చేశారు అని అన్నారు.నాగర్ కర్నూలు జిల్లాలో ఉన్న నాలుగు నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు అని అన్నారు.డాక్టర్ వంశీకృష్ణ పార్టీ అధికారం లోకి రావడానికి చేసిన కృషికి గుర్తింపుగా మంత్రి పదవి ఇవ్వాలి అని రాష్ట్ర నాయకత్వాన్ని కీ విజ్ఞప్తి చేశారు.

## తైక్వాండో రాష్ట్రస్థాయికి ఎంపికైన అన్నా చెల్లెలు..

**గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులతో మాస్టర్ బుద్ధారం రవికుమార్.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ కమిటీ హాల్లో జరిగిన తైక్వాండో జిల్లా స్థాయి పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన అన్నా చెల్లెలు బాలుర విభాగంలో బుద్ధారం లోకనాథ్, బాలికల విభాగంలో బుద్ధారం యశస్వి ఎంపికయ్యారు. అలాగే ఈనెల 19, 20, 21 తేదీలలో మంచిర్యాల జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభను కనబరిచి వనపర్తి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సొంత శివలీల బ్లాక్ బెల్ట్ బి ఎం ఆర్ కె తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ బుద్ధారం మురహరి, మాస్టర్ బుద్ధారం రవికుమార్ విద్యార్థులను అభినందించారు.

# పండుగ సాయన్న జయంతిని విజయవంతం చేయండి.

### ........... ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ

రాజ్యం భ్రష్టమై అవినీతి, దోపిడీ అత్యాచారాలు పెరిగినప్పుడు ప్రజల నుండి వీరులు ఉద్భవిస్తారు. అట్లా ప్రజలు రూపొందించుకున్న నాయకుడు తెలుగోల్ల పండుగ సాయన్న జయంతి కార్యక్రమాన్ని అనగా బుధవారం నాడు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకుందాం.

భారత స్వతంత్రోద్యమ (పంతోమిది వందల) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడు. పండుగ సాయన్న పద్దెంది వందల నుండి పంతోమిది వందల వరకు జీవించి ఉండవచ్చు. ముప్పై ఐదు నుండి ముప్పై ఏమిది ఏళ్ల వయసులో చంపబడి ఉండవచ్చు. పండుగ సాయన్న పేదప్రజలకు దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా, తెలంగాణ రాబిన్‌హుడ్ గా సుపరిచితుడు, ప్రజలను దోసుకుంటున్న దొరల, దేశముక్ ల, అధికారుల, సంపన్నుల ఆస్తులను పేదలకు పంచిపెట్టడమే కాకుండా ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి, తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని, ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించాడు, కానీ ఆధిపత్య శక్తులైన దేశముక్ లు, కరణంపటేళ్లు, భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించారు ఇది అప్పటి రాజరిక వ్యవస్థలో ఒక మహా నాయకుడి చరిత్ర

ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని వర్గాల ప్రజలకి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు మరియు



సమగ్ర అభివృద్ధి జరగాలంటే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల కల్పన కీలక భూమికను పోషిస్తున్నాయి తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న బీసీలకు ఈరోజు ప్రజాస్వామ్య వ్యవస్థలో తీరని అన్యాయం జరుగుతున్నా ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయి తప్ప న్యాయం చేయడానికి ప్రభుత్వాలు పార్టీలు కనీసం ప్రయత్నించడం లేదు ప్రభుత్వాలు ఎటువంటి కుల గణన, జన గణన లేకుండా ఈడబ్ల్యూఎస్ పేరుతో పది % రిజర్వేషన్లు రెడ్లకు, వెలమలకు ఇతర ఆరు శాతం లేని వర్గాలకు కల్పిస్తున్నాయి కానీ 54 శాతం ఉన్న బీసీ వర్గాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించమంటే కులగనణ చేస్తాం జనగనణ చేస్తాం అంటూ కాలయాపన చేస్తున్నాయి.

ఎటువంటి కుల గణన జనగణన లేకుండా పది% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఇచ్చినట్టు బీసీలకు యాభై% రిజర్వేషన్లను యూపీఏ ప్రభుత్వం రెండువేల పదకొండు లో చేసిన కులగణన, జనగణన లెక్కల ఆధారంగా లేక తెలంగాణ ప్రభుత్వం రెండు వేల పదిఏను లో చేసిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ఆధారంగా రెండు వారాలు లోపు బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉన్నా పెట్టుబడిదారీ వర్గాలు రాజకీయ పార్టీల ముసుగులో అధిక జనాభా ఉన్న బీసీ వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నాయి.తెలంగాణలో రిజర్వేషన్లు లేక తీవ్రంగా నష్టపోతున్న వర్గాలు బీసీ వర్గాలే బీసీ వర్గాల రాజ్యాధికారాన్ని, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అల్ప సంఖ్యాకవర్గాలు అధికారం ముసుగులో, పెట్టుబడిదారుల ముసుగులో, రాజకీయ పార్టీల ముసుగులో, దోచుకొని బీసీ వర్గాల హక్కులను కాలరాస్తూ బీదరికంలోకి నెట్టేస్తున్నాయి.

బీసీ వర్గాలు జనాభా ప్రాతిపదికన విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ అవకాశాలను సాధించుటకు మరియు ఓటుతో రాజ్యాధికార సాధనకి కృషి చేయాలని కోరుతున్నాంప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాధికార సాధనకి బీసీల్లో చైతన్యానికి పండుగ సాయన్న గారి జయంతి కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహించి విజయవంతం చేయాలని కోరుతున్నాం.

# మొగుళ్ళపల్లి మండలంలో ఆగని బియ్యం దందా

**-పేదల బియ్యం రేషన్ డీలర్ల పాలు**

**-మామూళ్ల మత్తులో అధికారులు**

**-అధికారుల అండదండలే మాకు ఉన్నాయంటున్న రేషన్ డీలర్లు**

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. బియ్యం మాఫియా ముఠా గ్యాంగ్ రేషన్ డీలర్ల ద్వారా కొనుగోలు చేసిన బియ్యాన్ని సరిహద్దులు దాటిస్తున్నాయి. పేదల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి, బయటి మార్కెట్లో అధిక ధరకు అమ్ముకొని రేషన్ డీలర్లు సొమ్ము చేసుకుంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంటే..మామూళ్ల మత్తులో నిద్రపోతున్న అధికారులు ఈ అక్రమ దందాను అడ్డుకోలేకపోతున్నారు. రేషన్ డీలర్లు కొనుగోలు చేసిన బియ్యాన్ని బియ్యం మాఫియా ముఠా గ్యాంగ్ అర్ధరాత్రి పూట డీసీఎంలు, బోలోరే వాహనాల్లో యథేచ్చగా రవాణా చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం మాత్రం చోద్యం చూస్తుంది. ప్రభుత్వం మారిన..పిడిఎఫ్ బియ్యం రవాణా మారడం లేదనే విమర్శలు మండలంలో గుప్పుమంటున్నాయి. పేదలకు పంపిణీ కావాల్సిన ప్రజా పంపిణీ బియ్యం..అక్రమార్కులకు ఆదాయపు వనరుగా మారింది. రైస్ మిల్లర్ల అక్రమ సంపాదనకు దళారులు తోడవడం..వారికి ప్రభుత్వ యంత్రాంగం సైతం మామూళ్ల మత్తులకు అలవాటు పడడంతో చౌక దందాతో దళారులు కాసులు సంపాదిస్తున్నారు. పౌరసరఫర శాఖ ద్వారా అందిన బియ్యాన్ని బయట మార్కెట్ లో రైస్ మిల్లర్లు అమ్ముకొని..పిడిఎఫ్ బియ్యాన్ని కొనుక్కొని రీసైక్లింగ్ చేస్తూ..లక్షల రూపాయలు అర్జిస్తున్నారు. వారికి దళారులు తోడవడంతో ఈ దందా రోజురోజుకీ మండలంలో విస్తరిస్తుంది.

**-మామూళ్ల మత్తులో యంత్రాంగం**

పేదలకు పంపిణీ కావాల్సిన బియ్యం అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ అక్రమార్కులకు పౌరసరఫరాల, రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం మామూళ్ల మత్తుకు అలవాటు పడడంతో యథేఛగా రేషన్ డీలర్లే దళారులుగా మారి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని డంపు చేసుకుని రేషన్ మాఫియా ముఠా గ్యాంగులకు బియ్యాన్ని అప్పజెప్పడంతో అర్ధరాత్రి పూట రవాణా చేస్తున్నారు. పేదల వద్ద 10 రూపాయల నుండి 13 రూపాయల వరకు కిలో బియ్యం తీసుకుని మిల్లర్లకు లేదా మహారాష్ట్రకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. నిత్యం పర్యవేక్షించాల్సిన పౌర సరఫరాల అధికారులు మాత్రం అప్పుడప్పుడు ఫిర్యాదులు వచ్చినప్పుడు డీలింగ్ చేసుకొని..నామమాత్రంగా తనిఖీలు చేస్తూ..పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి.

**-కోళ్ల ఫారాలకు తరలింపు**

మండలంలో రేషన్ బియ్యాన్ని నూకలుగా మార్చి కొందరు సరిహద్దులు దాటిస్తే..మరికొందరు కోళ్ల ఫారాలకు తరలిస్తున్నట్లు సమాచారం. బియ్యం స్మగ్లర్లు చట్టానికి చిక్కకుండా ఎప్పటికప్పుడు కొత్త దారులు వెతుకుతున్నారు. మొక్క జొన్నలకు అధిక ధర ఉండడంతో రేషన్ బియ్యాన్ని కోళ్ల ఫారాలకు వినియోగిస్తున్నారు. మిల్లులో నూకలుగా మార్చి లిక్కర్ కంపెనీలు, కోళ్ల ఫారాలకు తరలిస్తున్నారు. గ్రామాలలోని లబ్ధిదారుల నుంచి రేషన్ బియ్యం 10 రూపాయలకు కొనుగోలు చేసి కోళ్ల ఫారం యజమానులకు 17 రూపాయలకు అమ్ముతున్నారు. అలాగే గ్రామాల్లోని కొన్ని కిరాణా షాప్ ల యజమానులు కిలో బియ్యాన్ని రూ.13కు కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలిస్తుంటే..రేషన్ షాప్ ల నుంచి బియ్యాన్ని ఆటోల్లో నింపుకొని నేరుగా కోళ్ల ఫారాలకు, రైస్ మిల్లులకు తరలిస్తున్నట్లు సమాచారం.

# రైతు రుణమాఫీకి కొర్రీలా.?

**15 లక్షలపాస్ పుస్తకాలు రాలేదు, రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నారు**

**రుణమాఫీ జీవోను రైతులరుణమాఫీకి ప్రయోజనకరంగా సవరించాలి.**

**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి.**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

తెలంగాణ రైతు సంఘం(ఏ ఐ కె ఎస్) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్:567/15-07-2024 ప్రకారం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో గల అంశాలను సవరించి రెండు లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ధి కలుగునట్లు సవరించాల్సిందిగా తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని కోరుతుంది అన్నారు. జీవో ప్రకారం రేషన్ కార్డ్ ఆధారితంగా ఉన్న వారందరినీ ఒకే కుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒక వ్యక్తికి రుణమాఫీ వర్తింపజేయడం వలన, కుటుంబంతో విడిపడిన వారికి రుణమాఫీ వర్తించకపోవడంతో చాలామంది లబ్ధిదారులు నష్టం జరిగే అవకాశం ఉంది. ఆధార్ కార్డు, పాస్బుక్ డేటా, రేషన్ కార్డు డేటా ఒకటిగా ఉన్న వారికే వర్తింపజేశారు. ఆధార్ కార్డు లేని వారు, ధరణి సమస్యల వల్ల 15 లక్షల మంది పాస్ పుస్తకాలు రాలేదు, రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయి. వ్యవసాయం కొరకు రుణం తీసుకున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, జైంట్ లేయ బిలీటి గ్రూప్, రైతు మిత్ర గ్రూప్, కౌలు రైతు దార్లకు ఇచ్చిన లోన్ రుణమాఫీ వర్తించదని ప్రకటించడం సరైనది కాదు, వాస్తవానికి ఈ నాలుగు గ్రూపులోని వారు అత్యంత పేదలే కాక దళిత, గిరిజన, వెనకబడిన వర్గాలు వారు ఉన్నారు. కాబట్టి ఈ గ్రూపులో కూడా వర్తింపజేయాలి. రీ షెడ్యూల్ చేసిన రుణాలు కూడా రుణమాఫీ వర్తించదని నిబంధన పెట్టడం సరైనది కాదు.అదేవిధంగా రెండు లక్షలు మించి రుణం పొందిన వారు,రెండు లక్షల పైన ఉన్న అప్పు చెల్లిస్తేనే మాపి వర్తిస్తుందని నిబంధన పెట్టడం కూడా సరైనది కాదన్నారు. కాబట్టి పాసుబుక్కు ఉన్న ప్రతి రైతుకు, నాలుగు గ్రూపులకు, కౌలు రైతులకు, రీ షెడ్యూల్ చేసిన




వారికి, ప్రతి ఒక్కరికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## భారీ వర్షాల నుంచి నష్టపోకుండా చర్యలు చేపట్టాలి. సిపిఐ ఏఐటీయుసి డిమాండ్.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
ప్రజలు భారీ వర్షాలకు నష్టపోకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఐ, సిపిఐ అనుబంధ ఏఐటీయుసి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి సిపిఐ ఆఫీస్ లో సిపిఐ అనుబంధ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే శ్రీరామ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐదు రోజులపాటు భారీ అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో పలు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, కె ఎల్ ఐ, భీమా, జూరాల కాలువలు దెబ్బతినకుండా కాపాడాలి అన్నారు. మిషన్ భగీరథలో పనులు నాణ్యవంతంగా జరగలేదన్నారు. పానగల్ మండలం కేతేపల్లి లో 100 ఎకరాల ఆయకట్టు గల గుండ్ల చెరువు తూములు సరిగా లేవన్నారు. చెరువు, కుంటల కట్టలు, పంట, పాటు కాలువలు వెంటనే మరమ్మత్తు చేయాలన్నారు. ప్రాజెక్టుల కాలువల్లో జమ్ము, మట్టి పేరుకుపోయిందని, కాల్వల గట్లు దెబ్బతిన్నాయని, నీరు వదిలితే తెగిపోయే పరిస్థితి ఉందన్నారు. వర్షపు నీరు ప్రతి చుక్కను విడిచిపెట్టి తాగు నీటికి సద్వినియోగం చేసుకోవాలన్నారు. చాలామంది పేదలు ఇల్లు కట్టుకుని స్తోమత లేక శిథిలమైన ఇళ్లలోనే నివాసం ఉంటున్నారని, సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లుఇచ్చి నీడ కల్పించాలన్నారు. వర్షాలకు పారిశుద్ధ్యం పలు రకాల రకాల జబ్బుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. వాటర్ క్లోరినేషన్, తాగునీటి పైపుల లీకేజీల మరమ్మత్తు చేయాలన్నారు. సిపిఐ అనుబంధ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు ప్రతిష్ట చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్



అక్షర విజేత (విశాఖ బ్యూరో) పరిశ్రమల్లో జరిగే ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ప్రాణ నష్టం లేని విధంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని కంపెనీ యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ ఎం ఎం హరిందిర ప్రసాద్ ఆదేశించారు, కలెక్టరేట్ మీటింగ్ హాలులో మంగళవారం ఉదయం వివిధ విభాగాల అధికారులతో జిల్లా క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్ మీటింగ్ నిర్వహించారు, పరిశ్రమలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు, తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు, కార్మికులు ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు, అన్నిచోట్ల ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్లను నిత్యం అందుబాటులో ఉంచాలని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలో తగిన శిక్షణ అందించాలని సూచించారు, కార్మికులు ప్రజల ప్రాణాల విషయంలో ఎవరు ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలులేదని ఆయన పరిశ్రమల యాజమాన్యాన్ని హెచ్చరించారు, ఈ క్రమంలో ఆయా కంపెనీలు చేపడుతున్న భద్రత ప్రమాణాల గురించి ఒక్కొక్కరు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు, కార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఫ్యాక్టరీల చీఫ్ ఇన్స్పెక్టర్ సురేష్, జిల్లా తగిన శిక్షణ అందించాలని సూచించారు, కార్మికులు ప్రజల ప్రాణాల విషయంలో ఎవరు ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలులేదని ఆయన పరిశ్రమల యాజమాన్యాన్ని హెచ్చరించారు, ఈ క్రమంలో ఆయా కంపెనీలు చేపడుతున్న భద్రత ప్రమాణాల గురించి ఒక్కొక్కరు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు, కార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఫ్యాక్టరీల చీఫ్ ఇన్స్పెక్టర్ సురేష్, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం గణపతి, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అమ్మవారికి దండం పెట్టి భక్తి చాటుకున్న దొంగ

**వడ్డెపల్లి శ్రీ నల్లపోచమ్మ గుడిలో హుండీ దోచుకునేందుకు యత్నం**

**ముసుగులో వచ్చిన దొంగ హుండీ తెరిచేందుకు ప్రయత్నం**

**ఫలితం లేకపోవడంతో అమ్మవారికి దండం పెట్టి భక్తి చాటుకొని తిరిగి వెళ్ళిపోవడం విశేషం**

**రెండు సిసి కెమెరాలలో రికార్డు అయిన దృశ్యం**

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
హత్నూర మండల పరిధిలోని వడ్డెపల్లి గ్రామంలో శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి గుడిలోకి ఒక ముసుగు దొంగ ప్రవేశించాడు. మంగళవారం నాడు ఉదయం 3 గంటల 49 నిముషాల కు ఒక దొంగ బ్లూ జీన్స్ ప్యాంటు భూడిద రంగు జెర్కిన్ నీలం రంగు తెల్ల చారలు ఉన్న షర్ట్ వేసుకొని మూతికి మాస్కు వేసుకొని ఉన్నాడు. చేతిలో ఒక పరికరంతో వచ్చి హుండీ తెరువడానికి ప్రయత్నిచిన ఫలితం లేకపోవడంతొ అమ్మవారికి దండం పెట్టి భక్తి చాటుకొని తిరిగి వెళ్ళిపోవడం విశేషం. ఆ దొంగకు కెమెరాలు ఉన్నట్టు తెలుసేమో కాబోలు ఒక పథకం ప్రకారం



ముందుగానే మొఖం కనబడకుండా తగు జాగ్రత్తలు పడ్డట్టు తెలుస్తుంది. గతంలో ఇదే ఆలయంలో రెండు సార్లు దొంగతనం జరిగింది. అప్పుడు హుండీ ఊరవతల లభ్యం అయింది. కాని ఈ సారి ఒక దొంగ హుండీ తెరవడానికి యత్నించి స్థానికులు గమనించడంతొ అమ్మవారికి దండం పెట్టి అక్కడి నుండి పలాయనం చిత్తగించాడు.

# బొమ్మలు, విగ్రహాల తయారీకి ప్రసిద్ధి మంగాపురం కేంద్రం.. అత్యద్భుతంగా స్వరూపమే చెక్కుతారు.

### తనికెళ్లలో 40 అడుగుల స్వరూపము ఎత్తులోనే ప్రధమం

అక్షర విజేత ఖమ్మం:-
వారు స్వరూపము, విగ్రహము, బొమ్మలు తయారు చేస్తే శిల్పం చెక్కినట్లే ఉంటుంది. ఆధునిక టెక్నాలజీతో పాటు నవ, యువ తరంగా ఉండేవిధంగా నైపుణ్యత కలిగిన వారిచే బొమ్మలు తయారు చేయిస్తారు. వారుచేసిన బొమ్మలు అచ్చుగుద్దినట్లు రూపమే ఉంటున్నట్లుగా కనిపిస్తుంది. అంతా అత్యాధునిక టెక్నాలజీ కలిగిన విగ్రహాల తయారీ కేంద్రం ఖమ్మంజిల్లా తల్లాడ మండలం మంగాపురం అడ్డరోడ్ లో ఆంటోని రెడ్డి ఆర్ట్ స్టూడియో పేరుతో బొమ్మల కంపెనీ ఏర్పాటు చేశారు.

**కథోలిక సాంప్రదాయ స్వరూపములు.**

ప్రధానంగా కథోలిక సాంప్రదాయ స్వరూపములు చేస్తారు. 2 అడుగుల నుండి 80 అడుగుల వరకు అద్భుతమైన విగ్రహాలు చేయడం ప్రసిద్ధి. 14 స్థలములు, గ్రోటోలు, కల్వరి కొండలను బైబిల్ ఆధారంగా కట్టడములను నైపుణ్యం గల వారిచే అద్భుతంగా తయారుచేస్తారు.

**మహనీయుల, నాయకుల విగ్రహాలు సైతం..**

దేశంలో ప్రసిద్ధిగాంచిన సంఘసంస్కర్తల, మహనీయుల, రాజకీయ నాయకుల విగ్రహాలను తయారు చేయబడును. అదేవిధంగా ఇళ్లల్లో, ప్రధాన కూడళ్ళ పెట్టుకునే విధంగా ఫోటో ఇస్తే ఏ విగ్రహమైన అచ్చుగుద్దినట్లు చక్కడం వీరి నైపుణ్యత.

**తనికెళ్లలో 45 అడుగుల స్వరూపం వీరి ప్రతిభే..**

ఖమ్మంజిల్లా కొనిజర్ల మండలంలోని తనికెళ్ళ ప్రధాన రహదారి పక్కన 40 అడుగుల యేసుక్రీస్తు స్వరూపాన్ని ఇక్కడ తయారుచేసినవే. దేశంలోనే ఈ స్వరూపం ప్రత్యేక ప్రాముఖ్యత గాంచినదిగా పేరు పొందింది.

**మూడు రకాలుగా బొమ్మలు తయారీ..**

మూడు రకాల బొమ్మలను ఇక్కడ తయారు చేయడం



జరుగుతుంది. సిమెంట్, ఫైబర్, ప్లాస్టర్ ఆఫ్ ది ప్యారిస్ తో బొమ్మలు తయారు చేయబడును.

**ఆర్డర్లపై వివిధ రాష్ట్రాలకు సరఫరా.**

ఆర్డర్లపై దేశంలోని వివిధ రాష్ట్రాలకు విగ్రహాలను సరఫరా చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 25 అడుగుల విగ్రహాలు గుంటూరు జిల్లా ఫిరంగిపురం, 10 అడుగుల విగ్రహాలు హైదరాబాద్ ఆర్డర్ ఉండటం వల్ల తయారుచేసి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

**నైపుణ్యత గల వర్కర్లు..**

రాజమండ్రి, కేరళ రాష్ట్రాలకు చెందిన వర్కర్లచే విగ్రహాలు, స్వరూపములు తయారు చేస్తున్నారు. ఏ మోడల్ చేయాలన్నా అందంగా వచ్చే విధంగా చేయడం



జరుగుతుంది.

**ఆర్డర్ చేస్తే వెంటనే పంపిస్తాం.**
**తయారీ నిర్వాహకులు బాసాని దిలీప్ రెడ్డి..**

ఏ రాష్ట్రానికి చెందిన వారైనా తమకు ఫలానా బొమ్మ కావాలని ఆర్డర్ చేస్తే వెంటనే పంపిణీ చేస్తామని తయారీ అధినేత న బాసాని దిలీప్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే పలు రాష్ట్రాలకు ఇక్కడ నుంచి సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. బొమ్మను పట్టి రేట్లు ఉంటాయని, ఈ ప్రాంత పరిధిలోని వారందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విగ్రహాలు ఆర్డర్ కావలసినవారు సెల్ 92811 45557కు సంప్రదించగలరు.

# ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా అంగన్వాడి కేంద్రాలు

## ఎల్లంపేట సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలత

అక్షర విజేత మరిపెడ:-
ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని ఎల్లంపేట సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలత అన్నారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎల్లంపేట అంగన్వాడి - 3 లో సూపర్వైజర్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు ఉన్న పిల్లలందరినీ సమీపంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని లక్ష్యంతో ఈ అవగాహన ర్యాలీనీ నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించడంతోపాటు ఓనమాలు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయ కుమారి, సిఏలు రజిత, గీత, ఆశా వర్కర్ జ్యోతి, గ్రామ కార్యదర్శి సురేష్, కారోబార్ హుస్సేన్, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. వీరారంలో గ్రామంలో అంగన్వాడి 1, 2 కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు



గంట కవిత, ఏర్పుల శ్రీవాణి, ఆయమ్మ నాగలక్ష్మి, ఏఎన్ఎం మోహినమ్మ, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడి..

## పెద్ద శంకరంపేట కేంద్రంలో దయనీయంగా రోడ్లు..



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్: సోమవారం పెద్ద శంకరాపేట కేంద్రంలో కురిసిన చిన్నపాటి వర్షానికి పలు కాలనీలలో రోడ్లపై వర్షం నీరు చేరి రోడ్లు అధ్వానంగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన పలు వీధుల్లోని మట్టి రోడ్లు అభివృద్ధికి నోచుకోక అధ్వానంగా మారాయి. కొన్ని కాలనీలలో సిసి రోడ్లు నిర్మించినప్పటికిని మిషన్ భగీరథ పైప్లైన్ నిర్మాణం చేపట్టిన క్రమంలో రోడ్లు గుంతలుగా మారాయి. దీంతో నివాస గృహాల నుంచి రోడ్లపై నీరు చేరి చిత్తడిగా మారడం తో పాటు వర్షం నీరు నుంచి రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంది.. ముఖ్యంగా పెద్ద శంకరంపేట అంబేద్కర్ చౌక్ నుండి గాంధీ చౌక్ వరకు ఉన్న దశాబ్దాలుగా మట్టి రోడ్డు ఉండడంతో చినుకు పడితే ఆ ప్రాంతమంతా చిత్తడిగామారి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. వీటితోపాటు గాంధీ చౌక్ నుండి పాత గ్రామపంచాయతీ మీదుగా వెళ్లే సిసి రోడ్డు నాణ్యత లోపంతో పగుళ్ళతో కంకర బయటకు వచ్చి పలుచోట్ల రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి.. వీటిపై స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు వాపోతున్నారు.

# బాధితుడికి ఎల్ఓసి అందజేసిన కొమ్మూరి ప్రతాపరెడ్డి



అక్షర విజేత, కొమురవెల్లి: కొమురవెల్లి మండలము గురువన్నపేట గ్రామానికి చెందిన దండు రమేష్ బావ అయిన ఎల్లయ్య కిడ్నీ కి సంబంధించిన వ్యాధితో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు ఆ చికిత్స కోసం జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని సంప్రదించగా మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకువెళ్లి బాధితులకి ఒక లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎల్ఓసి రూపంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బుడిగె బిక్షపతి, వీరేశం, రమేష్ లు పాల్గొన్నారు.

# అంగన్ వాడి లో అమ్మ మాట అంగన్వాడి బాట

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమాన్ని చిన్నారులతో, చిన్నారుల తల్లిదండ్రులతో, ఏ. ఎల్. ఎం. సి. కమిటీ సభ్యులు సైతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు, తల్లిదండ్రులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికారం అందజేశారు. ఆట పాటల ఓడి అంగన్వాడి బడి, తల్లి బిడ్డల సంక్షేమం, అంగన్వాడి కార్యకర్తల ఆశయం, అంగన్వాడి ముద్దు, ప్రైవేటు వద్దు అంటూ ప్లే కార్డులు పట్టుకుని నినాదాలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అంగారి జ్యోతి సువర్ణ జమున సులోచన ఝాన్సీ, శారద, గంగా జమున, అంజమ్మ, సహిన బేగం, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డులతో రుణమాఫీ ఆంక్షలు ఎత్తివేయాలి.!

## తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త!!



అక్షర విజేత ,శివంపేట. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు రుణమాఫీని ఎగ్గొట్టేలా రైతులను మోసం చేసేలా ఉన్నాయని రేషన్ కార్డులతో రుణమాఫీ ఆంక్షలు ఎత్తివేయాలని మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యులు శివంపేట తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. ఆయన శివంపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మార్గదర్శకాల పేరుతో రైతులను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తుందని తెల్ల రేషన్ కార్డు ప్రమాణికం కాదని ఇటీవల పేర్కొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మార్చారని విమర్శించారు. డిసెంబర్ 9న 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తా పూచి నాదని రుణాలు తెచ్చుకొని వారు పరిగెత్తి తెచ్చుకోండి అని ప్రగల్బాల్ పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకాల పేరుతో రైతులను ఇప్పుడు చావు కబురు చల్లగా చెప్పారని మండిపడ్డారు .కాంగ్రెస్ సర్కార్ చేసిన మోసానికి రైతులు తప్పకుండా గుణపాఠం చెప్తారని హెచ్చరించారు .కెసిఆర్ ప్రభుత్వం అసలు రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు రుణమాఫీ అమలు చేశామని పేరు కోసం ప్రచారం కోసం తప్ప రైతుల మేలుకోరేవి కావని స్పష్టం చేశారు. రేషన్ కార్డు లేకుండా వ్యవసాయ రుణం పొందిన వారు అర్హులు కార అని ప్రశ్నించారు .రేషన్ కార్డు నిబంధనలు పెట్టి చాలామందికి రుణమాఫీ ఎగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అయిన కొత్త రేషన్ కార్డు ఇవ్వక పోవడమే కాక ప్రభుత్వం రుణమాఫీ రేషన్ కార్డు లింక్ చేయడంతో చాలామంది రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందించాలని ప్రభుత్వానికి శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# షరతులు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

## మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి



అక్షరవిజేత,పాపన్నపేట ఎన్నికల హామీల్లో ఇచ్చిన విధంగా ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. పంట రుణాల మాఫీ కి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాలను సవరించి 2లక్షల వరకు రుణమున్న రైతులందరికీ లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శశిధర్ రెడ్డి మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 31లక్షల మందికిలబ్ధి చేకూరుతుందన్నారు. అందుకే రేషన్ కార్డు తో ఎలాంటి సంబంధం లేకుండా రుణ మాఫీ చేయాలన్నారు . రీషెడ్యూల్ కు సైతం ఈ పథకాన్ని వర్తింపచేయాలని,రేషన్ కార్డు ను ప్రామాణికంగా తీసుకుంటే ఉమ్మడి కుటుంబం నుంచి విడిపోయిన వారికి రుణమాఫీ వర్తించదని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డు కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్షలాది మంది ప్రజలు ధరకాస్తు చేసుకొని ఎదురు చూస్తున్న విషయాన్ని గుర్తు చేశారు .రుణమాఫీ నుంచి మినహాయించినటువంటి పెదలు,బడుగు బలహీన వర్గాలు ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లుగా బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రాక పోవడంతో అసలుకు మించి వడ్డీలు పెరిగాయని, అందుకే చాలా మంది రైతలకు రుణం దాదాపుగా 2లక్షలకు పైనే ఉన్నదన్నారు. తక్షణమే అందరు రైతులకు 2లక్షల రుణాన్ని మాఫీ చేసే విధంగా సవరణలు చేపట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నట్లు శశిధర్ రెడ్డి తెలిపారు.

# 19వ వార్డు విద్యానగర్ ఏరియాలో మొక్కల పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు.



అక్షర విజేత మందమర్రి మున్సిపల్ కమిషనర్.మాట్లాడుతూ తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడవలసిందిగా కోరుతూ .వృక్షో రక్షితి రక్షితః.అని నినదించారు మరియు మొక్కల సంరక్షణ బాధ్యతను కూడా చేపట్టవలసిందిగా కోరడమైనది.ఇట్టి కార్యక్రమంలో 19 వ వార్డు ప్రజలు, ప్రజా ప్రతినిధులు మరియు మున్సిపల్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారువిలేజ్ మందమర్రి కి వెళ్లే రోడ్డులో గల మినీ ట్యాంక్ బండ్ మీద మున్సిపల్ సిబ్బంది చే ప్రత్యేకంగా మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు .పాటు మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. సుమతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి. ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ ఎండి. సోహలుద్దీన్, ఆఫీసర్లు కే. రాజన్న, దుర్గం శ్రీనివాస్, దుర్గం దుర్గాప్రసాద్, బిల్ కలెక్టర్లు ఏ. లక్ష్మీనారాయణ, డి చంద్రశేఖర్, ఇన్చార్జి మెప్మా టిఎంసి ఏనుగు రఘురాం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎం. గోపికృష్ణ, డాటా . తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరికి బస్సు వేసారండోయ్



అక్షర విజేత గోపాలపట్నం:: మా ఊరికి బస్సు వేశారండోయ్ అంటూ పాత గోపాలపట్నం, కొత్తపాలెం, నరవ, పరిసర ప్రాంత ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు, స్థానిక ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా మంగళవారం పశ్చిమ నియోజకవర్గం పరిధి కొత్తపాలెంలో 300 %చీ% అనే నెంబరు గల బస్సును జెండా ఊపి ప్రారంభించారు, ఈ బస్సు ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర మొదలుకొని ఎన్ఏడి, భాజీ జంక్షన్, పాత గోపాలపట్నం, కొత్తపాలెం, నరవ మీదుగా సబ్బవరం చేరుకుంటుంది, గత 15 సంవత్సరముల క్రితం ఈ ప్రాంతం మీదగా చింతగట్ల వరకు 6%దీ% అనే సిటీ బస్సు ప్రజలకు అందుబాటులో ఉండేది, భాజీ జంక్షన్ దరి రైల్వే గేటు వల్ల సమయభావం ఏర్పడటం, ట్రిప్పులకు తగ్గ సర్వీసు లేకపోవడం వలన ఈ బస్సును రద్దు చేయడంతో ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యేవారు, అయితే మరల తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే అయినటువంటి గణబాబు ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ అధికారులతో మాట్లాడి నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సబ్బవరం వరకు కొత్త బస్సును వేయడం జరిగింది, దీంతో స్థానిక ప్రజలు అలాగే ఈ ప్రాంతాలలో ఉన్నటువంటి రైతులు, వ్యాపారస్తులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తాడువాయి మెడికల్ క్యాంప్ ని సందర్శించిన :తహసీల్దార్ ఆంజనేయులు



అక్షర విజేత మునగాల న్యూస్: మునగాల: తాడువాయి గ్రామం లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ను సందర్శ చించి న మునగాల తహసిల్దార్ ఆంజనేయులు గ్రామం లో పారిశుధ్య కార్యక్రమం ఏర్పాటు గురించి, పలు సూచనలు చేయటం జరిగింది వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఇండ్లలాలో మురుగు నీరు, నిల్వ లేకుండా, వీదుల లో గేదెలను కట్టివేయటం, మానుకోవాలి, దోమలు నివారణకోసం వీదులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించటం జరిగింది, ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తం గా ఉండాలి అని సూచన చేయటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ శ్రీశైలం డాక్టర్ వైష్ణవి వైద్య సిబ్బంది లింగం రామకృష్ణ శారద శ్రీనివాస్ లింగయ్య ఏఎన్ఎంలు సుచరిత మమత ఆశ వర్కర్లు గ్రామ కార్యదర్శి అప్పగాన్ని సతీష్ తదితరులు పాల్గొన్నారు

# బట్టాపూర్ లో భక్తిశ్రద్ధలతో శీతల పండుగ వేడుకలు

అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఏరుగట్ల మండలంలోని బట్టా పూర్ గ్రామంలో గల తాండాకు గిరిజనులు, మహిళలు, కుటుంబ సపరివారంగామంగళవారం రోజున శీతల పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో కన్నుల వైభవంగా ఘనంగా నిర్వహించారు. తండావాసుల గిరిజనుల ఆరాధ్య దేవత లైన అమ్మ వార్లకు, డప్పు వాయిద్యాలతో, మంగళ హారతులతో గిరిజన యువతులు, తాండా కాలనీ వాసులు, గుడల నైవేద్యంతో ఊరేగింపుగా తీసుకెళ్ళి అమ్మ అమ్మవార్లకు సమర్పించారు. వారి ఆరాధ్యదేవతలైన అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయం చుట్టూ ప్రదర్శనలు జరిపి, మొక్కులు చెల్లించి భక్తిశ్రద్ధలతో శీతాల పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతలైన అమ్మ వార్లకు వర్షాలు సమృద్ధిగాకురువలని, పాడి పంటలు బాగా పండాలని,,పిల్ల పాపలతో, అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలనిఅమ్మ వార్లను భట్టాపూర్ తాండ గిరిజన కాలనీవాసులు, మహిళలు, యువకులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బట్టాపూర్ తాండా కుల పెద్దలు భూక్యా తిరుపతి నాయక్, తాండా వాసులు, భీమ నాయక్, బాధవత్ శివ నాయక్, అంజి నాయక్,భీముడు నాయక్, జగన్ నాయక్, వెంకట్ నాయక్,శ్రిని వాస్ నాయక్ ,రమేష్ నాయక్, శ్రీధర్ నాయక్, శివ నాయక్,నందు నాయక్, నారాయణ నాయక్, యువ నాయకులు జర్నలిస్ట్ దయానంద్ నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

# బట్టాపూర్ లో భక్తిశ్రద్ధలతో శీతల పండుగ వేడుకలు



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఏరుగట్ల మండలంలోని బట్టా పూర్ గ్రామంలో గల తాండాకు గిరిజనులు, మహిళలు, కుటుంబ సపరివారంగామంగళవారం రోజున శీతల పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో కన్నుల వైభవంగా ఘనంగా నిర్వహించారు. తండావాసుల గిరిజనుల ఆరాధ్య దేవత లైన అమ్మ వార్లకు, డప్పు వాయిద్యాలతో, మంగళ హారతులతో గిరిజన యువతులు, తాండా కాలనీ వాసులు, గుడల నైవేద్యంతో ఊరేగింపుగా తీసుకెళ్ళి అమ్మ అమ్మవార్లకు సమర్పించారు. వారి ఆరాధ్యదేవతలైన అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయం చుట్టూ ప్రదర్శనలు జరిపి, మొక్కలు చెల్లించి భక్తిశ్రద్ధలతో శీతాల పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతలైన అమ్మ వార్లకు వర్షాలు సమృద్ధిగాకురువలని, పాడి పంటలు బాగా పండాలని,,పిల్ల పాపలతో, అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలనిఅమ్మ వార్లను భట్టాపూర్ తాండ గిరిజన కాలనీవాసులు, మహిళలు, యువకులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బట్టాపూర్ తాండా కుల పెద్దలు భూక్యా తిరుపతి నాయక్, తాండా వాసులు, భీమ నాయక్, బాధవత్ శివ నాయక్, అంజి నాయక్,భీముడు నాయక్, జగన్ నాయక్, వెంకట్ నాయక్,శ్రీని వాస్ నాయక్ ,రమేష్ నాయక్, శ్రీధర్ నాయక్, శివ నాయక్,నందు నాయక్, నారాయణ నాయక్, యువ నాయకులు జర్నలిస్ట్ దయానంద్ నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పరిరక్షించాలి....

## గున్ముకుల గ్రామ సమాజిక కార్యకర్త రవీంద్రబాబు....



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని గున్ముకుల గ్రామంలో ప్రభుత్వ భూములు సర్వేనెంబర్ 358 సంబంధించిన భూములను ప్రభుత్వ రెవెన్యూ అధికారులు పరిరక్షించాలని గున్ముకుల గ్రామ సామాజిక కార్యకర్త ఎస్ రవీంద్రబాబు నారాయణపేట జిల్లా కలెక్టర్ ను కోరారు. మంగళవారం తన్వాడిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 358 సర్వేనెంబర్ సంబంధించిన ప్రభుత్వ భూముల పై ప్రత్యేక అధికారుల ద్వారా విచారణ చేపట్టాలని ఆయన జిల్లా అధికారులను కోరారు. గ్రామంలోని ఉన్న ప్రభుత్వ భూములను కొందరు రాజకీయ నాయకులు కబ్జాలు గురి చేస్తున్నారన్నారు. దాదాపు నాలుగు ఎకరాల నుండి ఆరు ఎకరాల వరకు ఈ సర్వే 358 నంబర్లు ప్రభుత్వ భూమి ఉంటుందన్నారు. ఇట్టి ప్రభుత్వ భూములు అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్న గ్రామపంచాయతీ అధికారులు కానీ జిల్లాస్థాయి అధికారులు కానీ పట్టించుకోవడం లేదన్నారు. అక్రమదారులపై స్థలాలను ఆకుపై చేసుకోవాలన్నారు అట్టి స్థలాలలో ప్రభుత్వ కార్యాలయాలు గాని అంగన్వాడీ భవనాలు కానీ తదితర వాటికి వాడుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలమును కబ్జా చేసిన వారిపై తక్షణమే విచారణ జరిపించాలని ఆయన అధికారులను కోరారు. 358 ప్రభుత్వ స్థలంపై ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన వివరించారు.కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని లేనియెడల గునుముఖుల గ్రామస్తుల ఆధ్వర్యంలో ధన్వాడ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్తలు నారాయణరెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# తప్పుడు ఆరోపణలు చేస్తున్న కోయిన్నీ వెంకన్న ఆర్ టి ఐ కార్యకర్త పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## విలేకరుల సమావేశంలో వినోభా నవోదయ కాలనీవాసులు

అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామం వినోబా (నవోదయ కాలనీలో గత ఏడేళ్లుగా భూదాన బోర్డు ఇచ్చిన 100గజాల స్థలంలో ప్రొసీడింగ్స్ ఆధారంగా ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేద కుటుంబాలవారు న్యాయమైన పోరాటం చేసుకుంటున్న క్రమంలో హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం మంచినీరు , కరెంట్ మొదలగు సౌకర్యాలు కల్పించమని , వాటి ఆధారంగా స్థానిక కలెక్టర్ , రెవెన్యూ , మున్సిపాలిటీ , విద్యుత్ అధికారులను అనేక దఫాలుగా కలిసిన సహాయం అందకపోగా వందలాది కుటుంబాల ప్రజలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతూ ఒక్కొక్క కుటుంబం నుండి కొంత కొంత డబ్బులు ఆర్థికసాయం కూడబెట్టుకొని కాలనీలోని పరిస్థితులను చక్కదిద్దుకొంటూ జీవన మరణ పోరాటం చేస్తున్న కాలనీవాసులకు అండగా ఉండాల్సిన సామాజిక బాధ్యత లేని ఒక అనధికార ఛానెల్ బమాప్ ఇండియా ( యూట్యూబ్ ఛానెల్ ) పేరుతో సమాచార హక్కు చట్ట ప్రచార వేదిక ప్రచారకర్తగా వ్యవహరిస్తున్న కోయిన్ని వెంకన్న అనే వ్యక్తి ది:13-07-2024న వీడియోలో చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని , ఒక రియల్ ఎస్టేట్ వాళ్ళ అండతో , వినోభా నవోదయ కాలనీలో గౌరవంగా బ్రతుకుతున్న ప్రజలపై కుట్రపూరితంగా కావాలనే నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తున్నాడు అని ఆరోపించారు వారి గౌరవమైన జీవనాన్ని అక్రమదారులు అని వెలకట్టి పేదల పరువును భంగం వాటిల్లేలా చేస్తున్నాడు . నిజమైన ఆధారాలు కావాలంటే ఏడెండ్లుగా చీకటిలో పిల్లపాపలతో మగ్గుతూ బ్రతుకుతున్న మమ్మల్ని అడిగితే చెప్పేవాళ్ళం . కానీ ఎవరో చెప్పిన శత్రువుల మాటలు నమ్మి సామాన్య పేద కుటుంబాలపై ఈలాంటి సంఘటన చర్యలకు పాల్పడినాడు ఇదా ఒక భారతీయుడి వ్యక్తిత్వం . ఇదే ఛానెల్ వ్యక్తి గత 2 సంవత్సరాల క్రితం కాలనీ వచ్చి మీరు మంచి న్యాయమైన పోరాటం చేస్తున్నారు మీకు మా మద్దతు ఉంటుంది అని మాట్లాడిన వ్యక్తి ఈ రోజు కక్షపూరితంగా పోలీసులతో , రెవెన్యూ వారికి కూడా లంచమిచ్చి పేదలను వేల రూపాయలు కొల్లగొడుతున్నారని ఆరోపణ చేశారు . ఒక ఛానెల్ నడిపే వ్యక్తి ఎటువంటి ఆధారాలు , అవగాహన లేకుండా విచక్షణ కోల్పోయి మాట్లాడారు . అలాగే సి.సి.ఎల్.ఏ భూదాన బోర్డు హైదరాబాద్ వారిని కూడా డబ్బులు ఆశ చూపారని ఇష్టం వచ్చినట్లు పిచ్చికూతలు కూసిన కోయిన్నీ వెంకన్న తండ్రి గోపయ్య ( ఫోన్ నెం: 8985847634 ) పై చట్టరీత్య చర్యలు తీసుకోని క్రిమినల్ చీటింగ్ కేసు నమోదు చేసి , వినోభా నవోదయ కాలనీ ప్రజలకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరుతూ కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదపై ఎటువంటి చర్యలు తీసుకోని ఈ పోలీసు యంత్రాంగం సామరస్యంగా కోయిన్ని వెంకన్నతో మాట్లాడి ఆయన ఏ ఆధారాలతో ఆ



తప్పుడు ఆరోపణలు చేశాడో మాట్లాడి మాకున్న ఆధారాలతో ఆయన చెప్పినవి అన్నీ అబద్ధాలు అని వాటిని ప్రచారం చేయవద్దు.అని మాట్లాడటానికి ది:14/07/2024న వెంకన్న ఛానల్ ఆఫీస్ కి వెళ్ళిన కాలనీ వాసులు , సంఘ కార్యకర్తలపై స్థానికంగా ఉన్న రాజకీయ నాయకుల , రియల్ ఎస్టేట్ వ్యాపారుల అండతో పోలీసులను ప్రయోగించి నిర్బంధాన్ని ప్రయోగించి కాలనీ వాసులను రాత్రి సమయంలో తెల్లవారు జామున వారి ఇంటిలో దౌర్జన్యంగా ప్రవేశించి అక్రమంగా అరెస్టు చేశారు వందలాది మంది కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదును పట్టించుకోని ప్రభుత్వం , పోలీసు యంత్రాంగం ఈ రాష్ట్రంలో ప్రజా పాలన ఉన్నదా . ప్రజలకు న్యాయం దొరుకుతుందా అనే విధంగా సామాన్య ప్రజలపై వారి ప్రజా వ్యతరేక పాలనను కొనసాగిస్తూ రాజకీయ నాయకుల రియల్ ఎస్టేట్ వ్యాపారుల కొమ్ముకాస్తూ పేదలను అనేక ఇబ్బందులు పెడుతున్నారు . దీనిని బట్టి ఇది పేదల ప్రభుత్వం కాదు అని తెలుస్తున్నది . దయచేసి దీనిని గమనించి వినోబా నవోదయ కాలనీ గ్రామ పేదలకు ఉన్న కోర్టు ఆర్డర్ లు, వారికున్న ఆధారాల ప్రకారం మంచినీరు , కరెంటు , రోడ్లు మొదలగు సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ని కోరుతూ అసత్యాలను ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వినోబా నవోదయ కాలనీ వాసులు స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరారు . ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పడిగ యర్రయ్య , సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కల్తీ రామచంద్రయ్య , జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కుంజ కృష్ణయ్య , షేక్ అక్తర్ , పద్మ ,నాగమణి , బాసు , సత్యనారాయణ , వెంకటనరసమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన విద్యార్థులు

## విద్యార్థుల సమస్యలు వివరించిన పెద్ద బోయిన వీరబాబు

## గర్ల్స్ కాలేజీ హాస్టల్ ప్రారంభిస్తాం అని విద్యార్థులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

అక్షర విజేత మరిపెడ:-
మరిపెడ మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ని యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్దబో యిన వీరబాబు యుఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కమిటీ నాయకత్వం తో కలిసి గర్ల్స్ కాలేజీ హాస్టల్ మానుకోటకు తరలించారు మరిపెడకు ట్రాన్స్ఫర్ చేయాలన్నారు. మరిపెడ ఎస్టి బాయ్స్ కాలేజ్ నూతన భవనం ఏర్పాటు ప్రారంభానికి నోచుకోవడం లేదని ప్రారంభించాల్సి ఉందన్నారుమరిపెడ మండల కేంద్రంలో మోడల్ గర్ల్స్ కాలేజ్ హాస్టల్ బిల్డింగు ఉన్నప్పటికీ హాస్టల్ ప్రారంభించడం లేదు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని కోరారు మారుమూల గ్రామాల నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని విద్యార్థులకు అనుగుణంగా సమయానికి మారుమూల తండాల నుండి ఎస్ టి ఆశ్రమ పాఠశాల గర్ల్స్ ఏర్పాటు చేయాలని మరిపెడ మండలంలో ఎక్కువ గిరిజన బాలికలు ఉన్నారని తెలిపారు రాంపురంలో గ్రామంలో రేకుల షెడ్డులో పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని నూతన భవనం ఏర్పాటు ఏర్పాటు చేయాలన్నారుప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి అద్దె



భవనంలో కొనసాగుతున్న డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలి ల్యాండ్ ఉన్నప్పటికీ భవనం ఏర్పాటు చేయడం లేదని పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్లు ఫీజు రియంబర్మెంటు విడుదల చేయాలి మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గర్ల్స్ అధ్యభవనలు కొనసాగుతుంది సొంత భవనం నిర్మించండి ఏకోపాధ్యాయ పాలన మరిపెడ మండలంలో కొనసాగుతుంది ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు సమయపాలన పాటించకపోవడం వల్ల మారుమూల తండాల్లో మారుమూల గ్రామాల్లో విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని చొరవ చూపి ఉపాధ్యాయుల పైన పూర్తిస్థాయిలో విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్ సందీప్ ప్రణయ్ వెంకన్న సంధ్య స్వరూప స్వాతి దీక్షిత ఉమ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ మార్గదర్శకాలపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి.

## సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి

అక్షర విజేత మునగాల న్యూస్:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ఎన్నికల ముందు. ఇచ్చిన రైతు రుణమాఫీ. ఎలాంటి ఆంక్షలు లేకుండా. అర్హత గల ప్రతి రైతుకు. రెండు లక్షల రుణమాఫీ చేయాలని. మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రైతు రుణమాఫీపై ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల వల్ల చాలామంది రైతులు నష్టపోయే అవకాశం ఉందని. ఎన్నికల ముందు తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే డిసెంబర్ 9వ తారీఖునే పూర్తి స్థాయిలో ఎలాంటి ఆంక్షలు నిబంధన లేకుండా అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా. సమీక్షలు సదస్సుల పేరుతో కాలయాపన చేస్తూ. మార్గదర్శకాల పేరుతో. రుణబారం తగ్గించుకునే ప్రయత్నం బాధాకరమని కావున డిసెంబర్ 12 .2018. కి ముందున్న రైతులకు వర్తించదు అనే నిబంధన. ఆసంమంజసమని రేషన్ కార్డు ( ఆహార భద్రత కార్డు ) పీఎం కిసాన్ పథకం ప్రామాణికమని. ప్రకటించడం. రెన్యువల్ చేసుకున్న రైతులకు. పథకం వర్తించదని చెప్పడం బాధాకరమని. అలాగే. సామాన్య మధ్యతరగతి రైతులు వారి పిల్లల చదువుల కోసం. ఇతర దేశాలకు పంపడం కోసం. ఐటీ రిటర్న్ చెల్లించే వారికి కూడా ఈ పథకం వర్తింపచేయాలని బ్యాంకులతో సంబంధం లేకుండా ఏ బ్యాంకులో పంట రుణం తీసుకున్న ప్రతి రైతుకు. ఎలాంటి నిబంధనలు పెట్టకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రైతులమాఫీ. వర్తింపచేయాలని అన్నారు. ఇలాంటి మార్గదర్శకాలు ఇచ్చి రైతుకు రుణభారం తగ్గించడం కన్నా ప్రభుత్వ భారం తగ్గించుకునే ప్రయత్నం చేసి లక్షలాది రైతుల ఆశలపై నీళ్లు



చల్లడమే అని విమర్శించారు

విజేత
బుధవారం జూలై 17,2024






# ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటం

## పల్లా దేవేందర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



అక్షర విజేత, కొండమల్లేపల్లి.
ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ( సీపీఐ )నిరంతరం పోరాటాల నిర్వహిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండలంలోని చెన్నంనేనిపల్లి ,చింతకుంట్ల గ్రామాలలో సిపిఐ శాఖ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుంచి నేటి తెలంగాణ సాధన వరకు జరిగిన విరోచిత పోరాటాల్లో ఎర్రజెండా సిపిఐ పార్టీ అగ్రభాగాములో నిలిచిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలే ఎజెండాగా ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజలకు అండగా నిలిచి పోరాడుతుంది ఎర్ర జెండా నే అని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులపై ప్రకటనతో కాలయాపన చేయకుండా తక్షణమే కార్యచరణ చేపట్టాలని ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఇండ్లు లేని పేదలందరికీ వెంటనే ఇల్లు నిర్మించాలని, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. చెన్నమనేనిపల్లి గ్రామములో సిపిఐ పార్టీ జెండాను గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల భిక్షమయ్య ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పీ శేఖరాచారి, కళ్ళు చరణ్ రెడ్డి, శ్రీనివాస్,ధర్మయ్య, నాగయ్య, ఆర్ లచ్చి రాం,టేకులపల్లి వెంకటయ్య,మధు,కాశయ్య, లక్షమయ్య,ఇద్దయ్య,మీనమ్మ,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో క్రియాశీల సభ్యులుగా చేరండి.... అఖిల భారత బీసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జనసేన నాయకులు కూన.శ్రీనివాస్(గ్యాస్ శ్రీను)పిలుపు...



అక్షరవిజేత,భీమవరం :
భీమవరం నియోజవర్గంలోని కార్యకర్తలు అభిమానులు జనసేన పార్టీలో క్రియాశీల సభ్యులుగా చేరి ఐదు లక్షల జీవిత బీమాతో పాటు 50 వేల ప్రమాద బీమా పొందవచ్చని జనసేన నాయకులు అఖిల భారత బీసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కూన శ్రీనివాస్ (గ్యాస్ శ్రీను) మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18వ తారీకు నుంచి 28వ తారీకు వరకు క్రియాశీల సభ్యత్వం నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. జనసైనికులు జనసేన నాయకులు వీర మహిళలు సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగస్తులు కావాలని కూన శ్రీనివాస్(గ్యాస్ శ్రీను) పిలుపునిచ్చారు.

# పవన్ కళ్యాణ్ నిర్ణయం ఆదర్శనీయం... ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్...



అక్షరవిజేత,భీమవరం:
సత్కరించే వారు పూలబొకేలు తేవద్దని జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం ఆదర్శ నీయమని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా అధినేత పవన్ కళ్యాణ్ ను పండ్లు, కూరగాయల బొకేలు వినియోగించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ సన్మానాలు, సత్కారాలకు కూరగాయలు, పండ్ల బొకేలు వినియోగించవద్దని, వాటిని వృద్ధుల ఆశ్రమాల్లో ఇస్తే వృద్ధులు ఒక రోజు అయినా ఎంతో ఆనందంగా ఉంటారని పవన్ కళ్యాణ్ సూచన ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ ఆలోచనలను పాటించాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కోరారు.

# పెబ్బేరులో ప్లాట్ల కొన్న 500 మందిబాధితుల ఆందోళన.



అక్షర విజేత
పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని 458 సర్వే నెంబర్ లో గత 15 సంవత్సరాల క్రితం కొందరు వ్యాపారస్తులు ప్లాట్లు వేసేటప్పుడు భూమిని ఇంప్లిమెంట్స్ చేసుకోవాలి ఆర్ ఓ ఆర్ లో భూమి చుట్టూ బోంద్రి లేదా కంచచేయాలి తర్వాత ప్లాట్లుగా వేయాలి ఆ విధంగా వేయకుండా ఇష్టానుసారంగా వ్యాపారస్తులు ప్లాట్లు అమ్ముకొని వెళ్ళిపోతారు తర్వాత ప్లాట్లుకొన్న కస్టమర్లు చాలా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది పెబ్బేరులో ఎన్నో వెంచర్లు ఇదేవిధంగావేశారు.అందులో పెబ్బేరు స్థానికులు సుమారుగా కనకదుర్గ వెంచర్, శ్రీనివాస వెంచర్ లలో 450 మంది ప్లాట్ల యజమానులు ఉన్నారు.కానీ హైద్రాబాద్ కు చెందిన ముగ్గురు ముస్లిం కబ్జా దారులు ఈ 458 నెంబర్ తో పాటు ఇదే రెవెన్యూ పరిధిలో 545,555 సర్వే నెంబర్ లను కలుపుకొని మొత్తం 13 ఎకరాల 39 గుంటలు మాఫీ ఇనాం అని వనపర్తి ఆర్డిఓ గారికి అప్పీల్ వేశారు.ఇట్టి విషయంలో వనపర్తి ఆర్డీఓ చుట్టూ ప్రక్కల రైతులతో గాని,ప్లాట్ యజమానులతో గాని సమగ్ర విచారణ చేయకుండా తూతూ మంత్రంగా హియరింగ్ జరిపి హైదరాబాద్ వాసులకు ఇట్టి భూమి చెందేవిదముగా ఆక్యూపన్సీ రైట్ సర్టిఫికెట్ ఇంప్లిమెంటేషన్ కొరకు స్థానిక ఎమ్మార్వో కు పంపించారు.విషయం తెలుసుకున్న ప్లాట్ ల యజమానులు,రైతులు విచారణ జరపకుండా వేరే వారికి మా భూములు అప్ప జెప్పడం పై తీవ్ర నిరసన తెలుపుతూ, ఇంప్లిమెంటేషన్ అప్పాలని కోరుతూ,మాకు అన్యాయం జరగకుండా మా ప్లాట్ లు మరియు భూములు మాకే దక్కాలని సుమారు 50 మంది ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో. కె.కిరణ్ కుమార్ గౌడ్. పరుశరాముడు. మైబు.శివారెడ్డి. ఎల్ల స్వామి. వెంకటేష్. నాగేశ్వర్ రెడ్డి. నిజాముద్దీన్. సర్వేష్.వెంకట రాములు. తదితరులు పాల్గొన్నారు

# సద్గురు మధుసూదన సాయి సేవలు ఆదర్శం



అక్షర విజేత కొండపాక
సమాజానికి సద్గురు మధుసూధన సాయి చేస్తున్న సేవలు అమోఘమని ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. మంగళవారం కొండపాక లోని శ్రీ సత్యసాయి ప్రశాంతి నికేతనం మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కళాశాల చైర్పర్సన్, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వనమోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. సభా కార్యక్రమానికి ముందుగా విద్యార్థుల నృత్యాలు, భక్తి గీతాలు ఎంతగానో అలరించాయి. అనంతరం జరిగిన సభలో ఎమ్మెస్సీ మేథమాటిక్ లో గోల్డ్ మెడల్ సాధించిన దివ్యభారతిని సుమన్ చేతులమీదుగా శాలువా కప్పి అభినందించారు. అనంతరం సుమన్ మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు పతనమవుతున్న తరుణంలో విద్యార్థినులకు విలువలతో కూడిన విద్యను ఉచితంగా అందించి, ఉన్నత విలువలను కాపాడుతూ భవిష్యత్ తరానికి అలవర్చే విధంగా సద్గురు మధుసూదనా సాయి చేస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు. ఆధునిక యుగంలో సనాతన ధర్మం కోసం, విలువల కోసం మధుసూదనా సాయి చేస్తున్న కృషి ఎంతైనా అభినందనీయం అన్నారు. సమాజానికి సేవ చేయాలనే తలంపు ప్రతి ఒక్కరిలో రావాలని , అవకాశాలను వినియోగించుకుంటూ తద్వారా సనాతన ధర్మం కోసం కృషి చేయాలని, భగవంతుడు ఎక్కడో లేడని, మనిషి రూపంలోనే ఉన్నారన్నారు. తెలంగాణలో ఐదు సంవత్సరాల క్రితం మహిళ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం, నేడు అది యూనివర్సిటీ స్థాయికి ఎదగడం ఎంతైనా గొప్ప విషయం అన్నారు.విద్యార్థినులకు ఉచితంగా చదువుతోపాటు, వసతి ఏర్పాటు చేయడం ఆర్థికంగా వారు నిలదొక్కుకునే విధంగా చేస్తున్న ప్రయత్నం ఎంతైనా అభినందనీయమన్నారు. అన్నారు. సమాజ హితం కోసం పాటుపడుతున్న ఇలాంటి సంస్థలకు ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి సంస్థలకు చేయూతనివ్వాలని అన్నారు. సద్గురు మధుసూదనా సాయి నిర్వహణలో, వారి ఆశీస్సులతో కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో 28 క్యాంపస్లు ఏర్పాటు చేసి , 6000 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడమే కాకుండా, ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఉచిత మెడికల్ కళాశాలను నిర్వహించడం ఒక్క సద్గురు శ్రీ మధుసూదనా సాయి వారికి చెల్లిందన్నారు. కళాశాలలో విద్యార్థినిలకు మార్షల్ ఆర్ట్స్ కూడా శిక్షణ ఇవ్వాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథి సుమన్ ను కళాశాల చైర్పర్సన్ పూర్ణిమ శంకర్ , కార్యదర్శి శంకర్ చేతుల మీదుగా ఉచిత రీతిన సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎకడమిక్ కోఆర్డినేటర్ శ్రీమతి సునయన, డిప్యూటీ చైర్ పర్సన్ లు రేష్మ కుందర్, మానస, అధ్యాపక సిబ్బంది, ఇంటన్స్, విద్యార్థులు పాల్గొన్నారు.... ఈ కార్యక్రమంలో కళాశాల ఎకడమిక్ కోఆర్డినేటర్ శ్రీమతి సునయన, డిప్యూటీ చైర్ పర్సన్ లు రేష్మ కుందర్, మానస, అధ్యాపక సిబ్బంది, ఇంటన్స్, విద్యార్థులు పాల్గొన్నారు....

# వాహనదారులు బండి పేపర్స్ తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలి



అక్షర విజేత పిట్లం.
పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని అన్నారం గేటు వద్ద పిట్లం ఎస్సై నీరేష్ ఆదేశానుసారం ఏఎస్ఐ లింబాద్రి ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం సమయంలో అన్నారం గేటు వద్ద తనిఖీ నిర్వహించామని ఏఎస్ఐ లింబాద్రి తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతను తెలుసుకొని అతివేగంతో ప్రయాణించ కూడదని బండికి సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకొని హెల్మెట్ కంపల్సరీ ధరించాలని అలాగే బండికి వెనక ముందు నెంబర్ ప్లేటు కంపల్సరీ ఉండాలని తెలిపారు లేనిచో వాహనాలను సీజ్ చేయడం లేదా జరిమానాలు విధించడం జరుగుతుందని ఆయన అక్షర విజేత ప్రతినిధితో తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు మహేష్ కుమార్ మరియు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అంజి బాబుని ఘనంగా సత్కరించిన జనసేన ని పవన్ కళ్యాణ్...



అక్షరవిజేత,భీమవరం:
భీమవరం నియోజకవర్గం నుండి కూటమి అభ్యర్థిగా అఖండ మెజార్టీతో గెలిచిన పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఘనంగా సత్కరించారు. మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన జనసేన పార్టీ శాసన సభ్యులకు రాష్ట్ర అధిష్టానం ఏర్పాటు చేసిన సత్కార కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అంజిబాబుకు శాలువా కప్పి పుష్ప గుచ్చం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గం అభివృద్ధిలో, సమస్యల పరిష్కారంలో జనసేన మార్పు పాలన కనిపించాలని సూచించినట్లు సమాచారం. ఇందుకు అవసరమైన సహాయ సహకారాలు, మద్దతు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కోసం రైతుల ఎదురుచూపు..



అక్షరవిజేత,టేక్మాల్ :
వర్షంకాలం ప్రారంభమై ఇన్ని రోజులైన పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు రైతుబంధు నిధులు విడుదల చేయాలని భారసా జిల్లా యువత కార్యదర్శ నాయికోటి భాస్కర్ అన్నారు.ప్రభుత్వ%శీ% కాలయాపన కోసం రైతుల అభిప్రాయ సేకరణ అంటుందిరైతులకు ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీల ప్రకారం ఎకరాకు పదివేల రూపాయలు గత ప్రభుత్వం రైతుబంధు చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరాకు 15000 ఇస్తామన్నారు కావున రైతులకు పెట్టుబడి సాయం కింద వెంటనే ఎకరాకు 15000 అందజేయాలని కోరారు. ఎందుకంటే వర్షాకాలం ప్రారంభమై భూమిని చదును చేసి విత్తనాల ఎరువుల కోసం రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు అలాగే కౌవులు రైతులకు కూడా ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామి ప్రకారం వారిని గుర్తించి వారికి కూడా సహాయం చేయాలని డిమాండ్ చేశారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
బుధవారం జూలై 17,2024

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ.



వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ములుగు జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్ ఒ అల్లం అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు ఇందులో భాగంగా అటెండెన్స్ ఓపి స్టాక్ రిజిస్టర్ల ను రికార్డులను పరిశీలించారు. అంతేకాకుండా గ్రామ గ్రామానికి నిర్వహించే మలేరియా డెంగ్యూ సర్వేలపై ఆరా తీశారు. పల్లెల్లో దోమలను నిరోధించడానికి పలు సూచనలు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మహేందర్ ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ జ్ఞానస వైద్య సిబ్బంది హాజరైనారు.

## అమ్మ బాట అంగన్వాడిబాట ర్యాలీ నిర్వహించారు.




అక్షర విజేత పిట్లం.
అమ్మ పాట అంగన్వాడిబాట కార్యక్రమాన్ని పిట్లం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పిట్లం ప్రధాన వీధుల గుండా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి పిల్లలను అంగన్వాడిలో చేర్పించాలని పిల్లలకు ప్రభుత్వం పౌష్టిక ఆహారం వివిధ సౌకర్యాలు కల్పిస్తుందని అవగాహన కల్పిస్తూ అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ మరియు అంగన్వాడి టీచర్లు రాధ ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ దాడి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలూరు గ్రామంలో మంగళవారం పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. సిపి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో ఆర్మూర్ ఎస్సై అంజమ్మ, టాస్క్ ఫోర్స్ సిబ్బంది లక్ష్మన్న, రాములు, అనిల్ కుమార్, నరసన్న, ఆజాము లు పేకాట స్థావరం పై దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఏడుగురు పేకాటరాయలు పట్టుబడగా 6 మొబైల్ ఫోన్స్, 19390 రూపాయలు నగదు పట్టుకున్నారు.ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలూరు గ్రామంలో మంగళవారం పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. సిపి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో ఆర్మూర్ ఎస్సై అంజమ్మ, టాస్క్ ఫోర్స్ సిబ్బంది లక్ష్మన్న, రాములు, అనిల్ కుమార్, నరసన్న, ఆజాము లు పేకాట స్థావరం పై దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఏడుగురు పేకాటరాయలు పట్టుబడగా 6 మొబైల్ ఫోన్స్, 19390 రూపాయలు నగదు పట్టుకున్నారు.

## కష్ట పడితే పదవులు వాటంతట అవే వస్తాయి
## -జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
## రాయలకు ఘనంగా సన్మానం







అక్షర విజేత ఖమ్మంటౌన్ :- కష్ట పడితే పదవులు వాటంతట అవే వస్తాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు పదవీ బాధ్యతలు స్వీకరించి తొలిసారి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో డిసిసి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ...పార్టీ కోసం కష్ట పడే వారిని అధిష్టానం ఎప్పుడు గుర్తు పెట్టుకుంటుందని తెలిపారు. పాలేరునియోజకవర్గంలో రాయల నాగేశ్వర్ రావు పార్టీ ని చెక్కు చెదరకుండా కాపాడుకుంటూ వచ్చారని, కార్యకర్తలకు అండగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలపై తనదైన రీతిలో అప్పటి పాలక పక్షంపై పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ పార్టీ కట్టుబాటులను గౌరవిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని తెలియజేశారు. రాయల భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

..అనంతరం మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ...కష్ట పడే మనస్తత్వం ఉన్న వ్యక్తి రాయల నాగేశ్వర్ రావు అని అలాంటి వ్యక్తిని గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం ప్రభుత్వంలో పదవి ఇవ్వడం శుభపరిణామం అని అన్నారు. మున్ముందు మరెన్నో పదవులు అలంకరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి పదవీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలను ఏకీభవిస్తూ, తనకు అప్పగించిన పదవిలో నిబద్ధతతో నడుచుకుంటూ అందరి మన్నలను పొందుతానని తెలిపారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి ఎమ్ ఎల్ సి పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ అద్యక్షులు ఎండీ జావేద్,నాగండ్ల దీపక్ చౌదరి,పి సి సి సభ్యులు వడ్డే నారాయణ, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా,ఐ ఎన్ టి యూ సి కిసాన్, సేవాదళ్,ఎసి ,మైనారిటీ సెల్ అద్యక్షులు దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, మొక్కా శేఖర్ గౌడ్, సద్ గౌస్,బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర కిసాన్,ఓ బి సి సెల్ ఉపాద్యక్షులు దాసరి దానియేలు, వడ్డేబోయిన నరసింహరావు,కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, నగర ఓబీసీ సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, మందపల్లి నాగమణి, ఉన్నం రాజశేఖర్ వివిధ మండలాల అద్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సి.ఐ. శంకర్'ని మర్యాదపూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలిపినా...

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్.**




అక్షర విజేత వాజేడు
ములుగు జిల్లా కేంద్రంలో ఇటీవలే నూతనంగా వచ్చినా సి.ఐ. వి.శంకర్'ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలిపినా తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్, కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి కోగిల రాంబాబు, దివంగత నేత కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మాజీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి ప్రియ శిష్యుడు మేడమ్ రమణాకర్, నాగరాజు, శివ, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఓ.సి అందజేసిన కాంగ్రెస్ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రానికి చెందిన మగ్దుమ్ అలీ షేక్ అనారోగ్యానికి గురి కావడంతో, కుటుంబ సభ్యులు హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్సనిమిత్తం చేర్పించారు. దీంతో అనారోగ్యానికి గురైన వ్యక్తి కుటుంబ సభ్యుల ఆర్థికంగాలేకపోవడంతో ఈ విషయం భీంగల్ మండల కాంగ్రెస్ నాయకులు, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి, తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రెండు లక్షల ఎల్.ఓ.సిని, మంజూరు చేయించి, భీంగల్ మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి అందించేలా కృషి చేశారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు, ఎల్ఓసి అందించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి, భీంగల్ మండల కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీంగల్ మండల, గ్రామ ,కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల విద్య, వారి భవితకు భద్రత ఎఫెర్ట్ డైరెక్టర్ విజయ్ కుమార్.



అక్షర విజేత, బోనకల్ : బాలికల విద్య వారి భవిష్యత్ కు భద్రత కల్పిస్తుందని ఏఫర్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ్ కుమార్ అన్నారు, మంగళవారం మండల పరిధిలోని గోవిందపురం గ్రామ ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన "పూరీ పధాయి దేశ్ కి భలాయి" కార్యక్రమంలో అయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు బాలికల విద్య ఈ దేశ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు బాలికల విద్య పట్ల సామాజిక వైఖరిలో మార్పు కోసం దేశవ్యాప్తంగా నిర్వహించే ఏడు వారాల అవగాహన కార్యక్రమంలో బాలికల విద్య పై మీటింగ్ ల ద్వారా సామజిక చైతన్యం కలిగిస్తున్నామన్నారు , ఎఫెక్ట్ కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూబాలికల విద్య పట్ల సామాజిక వైఖరిలో మార్పు కోసం దేశవ్యాప్తంగా నిర్వహించే ఏడు వారాల అవగాహన కార్యక్రమంలో బాలికల విద్య పై మీటింగ్ ల ద్వారా సామజిక చైతన్యం కలిగిస్తున్నామన్నారు , ఎఫెక్ట్ కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ భారతదేశంలో చిన్నారులందరికీ 14 సంవత్సరాల వయసు వరకు సార్వత్రిక విద్యను అందించడానికి ఉద్దేశించిన ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చిన సందర్భంగా బడి మానేసిన పిల్లల్ని పాఠశాలలోనికి లేదా కళాశాలకు తీసుకురావడం సామాజిక భాధ్యతగా భావిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ కుమారి, కమ్యూనిటీ ఆర్గనైజర్ కరుణ, సెంటర్ ఆర్గనైజర్ లాల్ బి, అంగన్వాడి టీచర్ విజయ, ఆశా వర్కర్ అంజలి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్.అండ్.ఆర్ భూముల దళారుల తోలు తీస్తా మధ్యవర్తిత్వంతో కోట్లు గడిస్తున్న దళారులు.



అక్షర విజేత జీలుగుమిల్లి

నిర్వాసితులను అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయల స్కాం.
ఇక వీరి ఆటలు చెల్లవు. నిర్వాసితులకు అప్పచెప్పేవరకు సాగు సాగదు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.. జీలుగుమిల్లి. జిలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలాల్లో పోలవరం నిర్వాసితులకు కేటాయించిన ఆర్ అండ్ ఆర్ భూములపై దళారులు కన్ను వేసి కోట్ల రూపాయల సొమ్ము చేసుకోవడం సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. జీలుగుమిలి మండలం లో ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కోరుటూరు,శివగిరి,గాజులగొందు, చీడూరు మిగిలిన గ్రామాల్లో నిర్వాసితులకు ప్రభుత్వం భూమికి భూమి కేటాయించి ఇస్తే ఆ భూములపై మండలానికి చెందిన పలువురు కన్నేసి నిర్వాసితులకు తక్కువ ధర కౌవులు ఇస్తూ అధిక ధర కౌలుకు మిగిలిన వారికి ఇస్తూ కోట్ల రూపాయల సొమ్ము చేసుకోవడం పై ఎమ్మెల్యే ఆగ్రహించారు.ఉపాధి లేక ఇబ్బందులు పడుతుంటే వారిని ప్రలోభాలకు గురి చేసి భూములు అక్రమిస్తున్నారని ఆరోపించారు.ఇన్నేళ్లుగా నిర్వాసితుల భూముల వ్యవహారం లో దళారులగా ఏర్పడి భూములు పై ఇష్టాను సారంగా వ్యాపారం చేసిన వారికి చర్యలకు ఎమ్మెల్యే ఆదేశించారు.నిర్వాసితుల భూముల్లోకి ఎవరు రాకుండా వారి భూములు వారే సాగు చేసుకునే దిశా గా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పోలీస్,రెవెన్యూ సంబంధిత అధికారులకి అదేశాలిచ్చామన్నారు.

## అమ్మ మాట - అంగన్వాడి బాట



అక్షర విజేత దేవరకద్ర

దేవరకద్ర మండల కేంద్రంలో అమ్మ మాట– అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటల ద్వారా విద్యను అందించనున్నారాని తెలిపారు. చదువు ఆరోగ్యంతో పాటు, పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు చాలా ప్రాముఖ్యం. అదేవిధంగా బోధనలోనూ కొత్త పద్ధతులతో సరికొత్త రూపం సంతరించుకోనున్నాయి. రెండున్నరేళ్ల వయస్సు వారి నుంచి ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా ప్రతి అంశం లోను మెరుగు పడనున్నాయి. దీనిలో భాగంగా బోధించే విద్య అందించే సేవల గురించి టీచర్లు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయలు, శకుంతల ,వినోద, మహేశ్వరి, రాణి ,యాదమ్మ, ఉదయ్ కుమారి, మణెమ్మ, మరియు మండల పెద్దలు ,యువకులు,తదితరులు పాల్గొన్నారు. చదువు ఆరోగ్యంతో పాటు, పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు చాలా ప్రాముఖ్యం. అదేవిధంగా బోధనలోనూ కొత్త పద్ధతులతో సరికొత్త రూపం సంతరించుకోనున్నాయి. రెండున్నరేళ్ల వయస్సు వారి నుంచి ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా ప్రతి అంశం లోను మెరుగు పడనున్నాయి. దీనిలో భాగంగా బోధించే విద్య అందించే సేవల గురించి టీచర్లు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయలు, శకుంతల ,వినోద, మహేశ్వరి, రాణి ,యాదమ్మ, ఉదయ్ కుమారి, మణెమ్మ, మరియు మండల పెద్దలు ,యువకులు,తదితరులు పాల్గొన్నారు.



## వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే





అక్షర విజేత మరిపెడ:-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర, వార్డ్ కౌన్సిలర్లతో కలిసి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ మొక్కలు నాటారుఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను పెంచాలని వాటిని కాపాడే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆక్సిజన్ అవసరం కావున మొక్కలను కూడా కాపాడుకుంటే ఆరోగ్యాలు కూడా బాగుంటాయన్నారు. మొక్కలను కాపాడడంలో అందరూ బాధ్యతయుతంగా పని చేయాలన్నారు.

**మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధికి అందరు సహకరించాలి.**

- శానిటేషన్ వీధి దీపాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి.
- వార్డులో అంతర్గత రోడ్లకు తాత్కాలిక మరమ్మతలు చేయాలి.

సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన అనంతరం మరిపెడ పురపాలక సంఘం మున్సిపాలిటీ చైర్ పర్సన్ సింధూర ఆధ్వరంలో సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై మున్సిపాలిటీ కమిషనర్,వార్డు కౌన్సిలర్ తో కలిసి అందరి అభిప్రాయాలను సేకరించారు.వార్డ్ కౌన్సిలర్లు వార్డులో అంతర్గత సిసి రోడ్లు,సైడ్ డ్రైనేజీ కాలువలు,వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రధాన సమస్యగా తెలిపారు.అలాగే కొత్తగా ఇల్లు నిర్మించుకున్న వారికి ఇంటి నెంబరు కల్పించాలని,వర్షాకాలం కావున శానిటేషన్ చేయాలన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం వార్డ్ కౌన్సిలర్ లు అందరూ సహకరించాలని అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను తీర్చాలన్నారు.తాత్కాలికంగా వర్షాకాలం ఉన్నందున వార్డులలో గుంతలు గా ఉన్న రోడ్లను పూడ్చాలన్నారు.చీకటిగా ఉన్న వార్డులో వీధి దీపాలను ఏర్పాటు చేయాలన్నారు.విధిగా సక్రమంగా ఇంటి పన్నులు చెల్లించే విధంగా వార్డ్ కౌన్సిలర్లు బాధ్యత తీసుకొని మరిపెడ మున్సిపాలిటీకి ఆదాయాన్ని పెంచాలన్నారు.వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ చేపట్టాలని నాటిన మొక్కలను కాపాడుకోవాలన్నారు.ప్రభుత్వ స్థలాలను గుర్తించి మొక్కలు నాటాలన్నారు.మరిపెడ మున్సిపాలిటీ దశల వారీగా అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువీర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్,15 వార్డుల కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, మరిపెడ మున్సిపాలిటీ కమిషనర్ వెంకటస్వామి,ఎమ్మార్వో సైదుల్, విద్యుత్ ఏఈ పావని,మెప్మా జిల్లా అధికారి విజయ,మరిపెడ మున్సిపాలిటీ ఉద్యోగులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ అమలు చేయాలన్న సంకల్పం కేవలం కాంగ్రెస్ పార్టీ దే



అక్షర విజేత, రాయికల్:

రైతు రుణమాఫీ పైన హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. రాయికల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడూతూ ఆనాడు %ఖ్రా -హా% ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏక కాలంలో 1 లక్ష రూ.ల రుణమాఫీ జరిగింది మళ్ళీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ హయాంలో 2 లక్షల రూ.ల రుణమాఫీ ఏకకాలంలో చేయడం హర్షించ వలసిందే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు లక్ష రూ.ల వరకు రుణమాఫీ చేస్తామని పేర్కొన్నప్పటికి ,అది విడతల వారిగా వచ్చేసరికి కేవలం వడ్డీ మాఫీ అమలు కార్యక్రమంగా మిగిలి పోవడం జరిగింది.ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ప్రభుత్వం పై కొంత ఆర్థిక భారంగా భావించినప్పటికీ రైతు సంక్షేమం ప్రధానం కాబట్టి రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా ఏ ఆంక్షలు లేకుండా కుటుంబం ఒక యూనిట్ గా ఆగస్టు15 లోపు 2 లక్షల రూ.ల పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేసే విదంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ప్రతిపక్షాలు అనుమానాలు పెట్టె విదంగా ప్రయత్నాలు చేస్తున్నాయి.
రేషన్ కార్డు అనేది ఫ్యామిలీ యూనిట్ ను గుర్తింపు చేయడానికి మాత్రమే ఉదాహరణకు భార్యాభర్తలు ఉంటారు భార్య భర్తలకు కలిపి రెండు లక్షల రూ.లు రుణమాఫీ అవుతుంది.

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా దీని పైన క్లారిఫికేష్ ఇచ్చారు**

రేషన్ కార్డ్ ఫ్యామిలీ యూనిట్ గుర్తింపు చేయడానికి తప్ప రుణమాఫీ అమలు చేయడానికి ఏ విదంగా అభ్యంతరం కాదు రేషన్ కార్డు లేనివారు కూడా 2 లక్షల రుణమాఫీ పొందే అవకాశం ఉంది.కాంగ్రెస్ దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో ఏక మొత్తంలో 2 లక్షల రూ. ల రుణమాఫీ చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం.బీజేపీ పాలిత రాష్ట్రాలలోఎక్కడ కూడా రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేపట్టడం లేదు.గత ప్రభుత్వంలో సాగు చేయని భూమికి రైతు బంధు ఇవ్వడంతో నిధులు దుర్వినియోగం కావడం జరిగింది. ఆ విధంగా కాకుండా సాగు చేసే రైతుకు మాత్రమే రైతు భరోసా కల్పించాలని ప్రభుత్వం ముందుకు పోతుంది.పంటల బీమా కూడా గత ప్రభుత్వ హయాంలో ప్రకృతి వైపరీత్యాలతోనే లేదా చీడపురుగులతోనే పంట నష్టపోయిన కూడా ఎప్పుడు రైతును ఆదుకున్న దాఖలాలు లేవు. ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతి వైపరీతలతో కానీ చీడ పురుగులతో కానీ పంట నష్టపోతే వారిని ఆదుకునే విధంగా పంటల బీమా పథకం వాస్తవంగా దేశంలో రైతు 50 శాతం ప్రీమిలియం చెల్లించే విధంగా అమలు అవుతుంది. దీనిలో 25 % కేంద్ర ప్రభుత్వం 25% రాష్ట్ర ప్రభుత్వం 50 % రైతులు అమలు అవుతుంది. కానీ మన రాష్ట్రంలో 25% కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రం ప్రభుత్వం చెల్లించే 25% తో పాటు రైతులు చెల్లిస్తున్న 50% కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే విధంగా రైతు పైన ఎలాంటి ఆర్థిక భారం లేకుండా కేవలం తెలంగాణ రాష్ట్రం లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అమలుకు కార్యాచరణను రూపొందిస్తుంది.మేము పేర్కొన్న 3 అంశాలు కూడా రుణమాఫీ, రైతు భరోసా, పంటల బీమా పథకం కానీ దేశంలో ఉన్న రాష్ట్రాలలో బిజెపి పాలిత రాష్ట్రాలలో కూడా ఎక్కడ కూడా రుణమాఫీ చేయాలన్న సంకల్పం లేదు రైతు భరోసా ***కేవలం ప్రధానమంత్రి 6000 రూపాయలు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది.***
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఎకరాకు 7500 ఇవ్వబడే విధంగా ముందుకు వెళుతుంది.వరి ధాన్యం మద్దతు ధర గిట్టుబాటు కావడం లేదని బావనతోని సన్నారకాలను ప్రోత్సహిస్తున్నాం. తెలంగాణలో రైతుకు మేలు చేసే సన్న రకం సాగు చేసే రైతుకు ప్రతి క్వింటాల్ 500 రూ:లు మద్దతు ధ అదనంగా ఇవ్వడం జరుగుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ఆరు మాసాలలో రాయికల్ మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పూర్తి చేయడం జరిగిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు.

## బొప్పూడిలో తొలి ఏకాదశి నిర్వహణకు వైభవంగా ఏర్పాట్లు



అక్షర విజేత బొప్పూడి

విశిష్ఠమైన తొలి ఏకాదశిని పురస్కరించుకుని చిలకలూరిపేట మండలం బొప్పూడి కొండపై ఉన్న శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద వేడుకల నిర్వహణకు వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నారు. హిందువులు ఎంతో పవిత్రంగా భావించే ఏకాదశి, విష్ణుమూర్తికి ఎంతో ప్రీతికరమైన బుధవారం రోజు రావడంతో ఈ పర్వదినాన్ని మరెంతో ప్రత్యేకంగా భావిస్తూ సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ దంపతులు, మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం స్వామివారిని దర్శించుకున్నారు. జస్టిస్ బి.కృష్ణమోహన్ స్వగ్రామం బొప్పూడిలో వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు గ్రామంలోని ఆలయాలకు జస్టిస్ కుటుంబం వంశపారంపర్య ధర్మకర్తలుగా ఉన్నారు. ఈ సందర్భంగా అర్చక బృందం వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికింది. ఏటా బొప్పూడి కొండపై తొలి ఏకాదశి సందర్భంగా తిరునాళ్లు నిర్వహిస్తారు. అందులో భాగంగా మంగళవారం కొండపై కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సుదర్శన హోమం నిర్వహించారు. ఈ హోమంలో ఏపీ జస్టిస్ బి.కృష్ణమోహన్ దంపతులు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొన్నారు. అంతకు ముందు కొండపై ఉన్న ఆలయంలో కల్యాణ వెంకటేశ్వరస్వామికి జస్టిస్ బి.కృష్ణమోహన్ దంపతులు, ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు. తొలి ఏకాదశి పర్వదినం ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అంతకు ముందు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్‌ను ఆయన నివాసంలో ప్రత్తిపాటి పుల్లారావు మర్యాద పూర్వకంగా కలిశారు. జస్టిస్ దంపతులను శాలువాతో సత్కరించారు.

# ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలి -తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్



అక్షర విజేత ఖమ్మం టౌన్ :– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ అమలు కోసం విడుదల చేసిన మార్గ దర్శకాలు ఆర్థిక భారాన్ని తగ్గించుకునే ప్రయత్నంగా ఉంచని వాటిని సవరించి షరతులు ఎత్తివేసి కటాఫ్ తేదీల మధ్య ఉన్న పంట రుణాలన్నీ మాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి ఆచరణలోకి వచ్చేసరికి అందరికి రుణమాఫీ చెందకుండా షరతులు విధించడం సమాంజసం కాదన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీ కొందరికి చేసి కొందరికి ఎగనామం పెట్టడంతో రైకుల ఆగ్రహానికి గురైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.

తెలంగాణలో భూమి కలిగి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ అందిస్తామని చెబుతూనే కుటుంబాన్ని నిర్ధారించడానికి ఆహార భద్రత కాడ్డు ప్రమాణికంగా తీసుకుంటామని రైతు రుణ ఖాతా ఆధార్, పానుపుస్తకం ఆధార్, రేషన్ కార్డు ఆధార్ లింక్ ఆధారంగా రుణమాఫీ అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రధాన మంత్రి కిసాన్ పథకం మినహాయింపులను పరిగణలోకి తీసుకోవాలని మార్గదర్శకాల్లో చెప్పడం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రుణమాఫీ ఎన్నికల వాగ్దానాన్ని తుంగలో తొక్కడమే అవుతుందన్నారు. ప్రభుత్వం ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు మాత్రమే ఇటువంటి షరతులు పెడుతుందని బాగం విమర్శించారు. కుటుంబం నిర్దారించుకోవడానికి రేషన్ కార్డు ప్రమాణికం అవసరం లేవని భార్య, భర్తలు, మైనర్ పిల్లలు కుటుంబంగా పరిగణిస్తారని గత రుణమాఫీ సమయంలో ఇదే పద్ధతిని అనుసరించారని ఇప్పుడు అదే పద్దతిని అనుసరించవచ్చునన్నారు. రేషన్ కార్డు ప్రమాణికమైతే అనేక మందికి రేషన్ కార్డులు లేవని గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ఉన్న కార్డుల్లో కూడా చాలా మందికి వివాహాలు జరిగి వేరే కుటుంబంగా మారారన్నారు. దీని వల్ల అనేక మంది రుణమాఫీకి దూరమవుతారని, పిఎం కిసాన్ మినహాయింపులు పరిగణలోకి తీసుకోవడమంటే రాష్ట్ర ప్రభుత్వానికి రుణమాఫీ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని అర్ధమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులు ఉంటే కొద్దీ మంది రైతు కుటుంబాలకు మాత్రమే సిఎం కిసాన్ అందుతుండన్నారు. ఒక వైపు ప్రతి కుటుంబానికి రుణమాఫీని అందిస్తామని చెబుకూనే మరో వైపు ఇటువంటి షరతులు పెట్టి కోతలు పెడుకుందని విమర్శించారు. రీషెడ్యూల్ రుణాలకు మాఫీ వర్తించదని ప్రభుత్వం చెప్పడం భావ్యం కాదన్నారు. కరువు, వరదలు వచ్చినప్పుడు రుణాలు రీ షెడ్యూల్ చేసుకున్నారని గత ప్రభుత్వం కూడా రీ షెడ్యూల్ చేసుకున్న రైతులకు ఆన్యాయం చేసిందన్నారు. ఈ ప్రభుత్వం కూడా అదే బాటలో వయనిస్తుందన్నారు. ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ చేయాలని కాలయాపన చేయకుండా తక్షణమే రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని బాగం తెలిపారు.

# ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసిన రాయికల్ పట్టణ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు



అక్షర విజేత, రాయికల్: రాయికల్ పట్టణ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు రాయికల్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన టి. అశోక్ ను మంగళవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ షాకీర్, అబ్దుల్ మొబిన్, ఇంతియాజ్ ,ఖలీల్ సాబీర్, మసూద్, మంజూరు ఖాన్, సయ్యద్, మోహిజు అబ్దుల్ అస్లాం, అబ్దుల్ హాసస్. పూరెల్లి శ్రీనివాస్, సోహెల్, ఫుజల్ ,సల్మాన్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# పంచాయతీ కార్యదర్శులకు బదిలీ

## మరో 11 మంది జూనియర్ కార్యదర్శులు బదిలీలకు అవకాశం స్పష్టం చేసిన అధికారులు





అక్షర విజేత, తాండూరు
తాండూరు మండలం పరిషత్ కార్యాలయంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. ఆయా గ్రామాలలో పనిచేస్తున్న నలుగురు జూనియర్ కార్యదర్శులు బదిలీపై వెళ్లారు. వీరితో పాటు మరో పదకొండు మంది జూనియర్ కార్యదర్శులను కూడా బదిలీ చేసే అవకాశం ఉందని అధికార యంత్రాంగంలో ప్రచారం జరుగుతోంది. తాండూర్ మండలంలోని అంతారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్ మల్కాపూర్ కు, మల్కాపూర్ గ్రామ పంచాయతీ మోన్యా నాయక్ యాలాల మండలం రాఘవపూర్ పంచాయతీకి, వీరారెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి కిష్టప్ప బండమీది పల్లి గ్రామ పంచాయతీకి బదిలీపై వెళ్లారు. అదేవిధంగా బిజ్వార్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణను ఇతర జిల్లాకు బదిలీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా మరో పదకొండు మంది జూనియర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విశ్వనాథం. సత్యనారాయణ రెడ్డి. కరుణాకర్ రెడ్డి. శృతి .రవి .యాదగిరి. బాలరాజ్. అశోక్. వెంకటప్ప .జయమ్మ . శివాణీ రెడ్డి. బదిలీపై వెళ్లేందుకు దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.తాండూర్ మండలం లోనికొత్తగా పంచాయతీ కార్యదర్శులు కూడా నియామకం అయ్యారు. అంతారం పంచాయతీ కార్యదర్శిగా వీరప్ప, వీరారెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శిగా రవీందర్ లు నియామకం అయ్యారు. ఈనెల 20వ తేది తర్వాత బాధ్యతలు చేపడుతున్నట్టు తెలుస్తుంది .

# ఆటోనగర్ పూర్తి చేసి చిలకలూరిపేటకు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తాం: ప్రత్తిపాటి

### ఏపీఐఐసీ అధికారులతో కలిసి ఆటోనగర్‌ను పరిశీలించిన ప్రత్తిపాటి

### బుధవారం సాగర్ కుడి కాల్వ ద్వారా తాగునీటికి 5 టీఎంసీల విడుదల: ప్రత్తిపాటి

### సోమ లేదా మంగళవారానికి చిలకలూరిపేట చెరువుకు సాగర్ జలాలు: ప్రత్తిపాటి




అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన ఆటోనగర్‌ను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేసి చిలకలూరిపేటకే ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తామని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సకల సౌకర్యాలతో త్వరలోనే లబ్ధిదారులకు అక్కడ కేటాయించిన ప్లాట్లు కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. చిలకలూరిపేట మండలం పోతవరం వద్ద ఆటోనగర్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. తెదేపా గత ప్రభుత్వం 2016లోనే ఈ ఆటోనగర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు చేపట్టామని, ఆటోమొబైల్స్ యూనిట్ల ఏర్పాటుకు ఏపీఐఐసీ 42.30 ఎకరాల భూమి కూడా కేటాయించిందన్నారు ప్రత్తిపాటి. నాడు రూ.50 కోట్లతో తొలిదశలో రహదారులు, విద్యుత్ స్తంభాలు, అంతర్గత మురుగు కాల్వలు పూర్తి చేసినా 2019లో ప్రభుత్వం మారడంతో ఆ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆటోనగర్ పనులు తిరిగి పట్టాలెక్కించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఏపీఐఐసీ డీజడ్ఎం జీవన్, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన డీజడ్ఎం దొరబాబుతో చర్చించారాయన. ఆటోనగర్‌కు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు. ఫేజ్–1, ఫేజ్–2లను కలిపి మధ్యలో ఉన్న భూముల రైతులు ముందుకొస్తే వాటిని కూడా అభివృద్ధి చేయాలని, గత పాలకుల్లా ఎవరిపై ఒత్తిడి మాత్రం చేయమని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు. నాడు తొలి దశ పనులతో పాటు లబ్ధిదారులను కూడా ఎంపిక చేశామన్నారు. కానీ తర్వాత ఈ ఆటోనగర్‌కే కాదు ఇంకొక ఆటోనగర్‌కు కూడా స్థలం ఇస్తామని చెప్పిన వైకాపా అవన్నీ మరిచిపోయి ప్రజల్ని మోసం చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వం మారడంతో ఇంతకాలానికి ఆ గ్రహణం వీడిందన్నా రు. టాటా, మహీంద్రా కంపెనీల తరహా జీపులు తయారుచేసే శక్తి సామర్థ్యాలు ఉన్న కార్మికులు ఇక్కడ ఉన్నారన్నారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన ఆటోనగర్‌ను ఎందుకు నిర్లక్ష్యం చేశారో వారికే తెలియాల్నునారు. ఎంఎస్ఎంఈలో ఏమైతే ప్రయోజనాలు ఉన్నాయో వాటితో పాటు ఏపీఐఐసీ ద్వారా వచ్చే ప్రయోజనాలను తీసుకుంటామని వివరించారు. ఇక్కడి కార్మికుల్లో ఎక్కువమంది పేదలు, ముస్లిం మైనార్టీలు ఉన్నారన్నారు. వారందరికీ అనువుగా ఉంటే తప్ప ఇక్కడికి రారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లి ఎంతమేరకు వారికి రాయితీలు ఇప్పించాలో అంత ఇప్పిస్తామన్నారు. ఎంఎస్ఎంఈ ద్వారా స్టేట్ జీఎస్టీ 9% ఐదేళ్లు ఉచితంగా ఇప్పిస్తామంటున్నారని తెలిపారు. ఐదేళ్లు రాయితీ ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు రాయితీ, అభివృద్ధి కూడా చేయాల్సి ఉందన్నారు. ఎంఎస్ఎంఈలో ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం వరకు రాయితీ వస్తుందన్నారు. 3 శాతం వడ్డీ రాయితీలు ఉన్నాయన్నారు. అదేవిధంగా ఎంఎస్ఎంఈ, ఏపీఐఐసీ, రాష్ట్ర ప్రభుత్వం అయితే 25 పైసలకే రుణాలు ఇప్పించే సౌకర్యం ఉందని ఏపీఐఐసీ అధికారులు చెప్పారన్నారు ప్రత్తిపాటి. విద్యుత్ ఛార్జీలను యూనిట్‌కు రూపాయి తగ్గించే సౌకర్యం కూడా ఉందని చెప్పారని, ఏది ఏమైనా రాయితీలు ఎక్కువ ఉంటే తప్ప ఈ ఆటోనగర్ ముందుకు వెళ్లే అవకాశం లేదన్నారు. ధర కూడా తగ్గించమని చెబుతున్నారన్నారు. గతంలో స్క్వేర్ మీటర్ రూ.1096 పెట్టారని, కానీ ఆ ధర ఎక్కువగా ఉందని చెబుతున్నారని, కాబట్టి వీటన్నింటిపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడిన తర్వాత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి చిలకలూరిపేట ఆటోనగర్ ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఆయనకు వివరించి ఏవిధంగా రాయితీలు కల్పించాలో చర్చిస్తామన్నారు. ఈ ఆటోనగర్‌లో మొత్తం 42.30 ఎకరాల్లో 613 ప్లాట్‌లు ఉన్నాయన్నారు. 613 మంది కార్మికులకు ఇవ్వొచ్చని తెలిపారు. ఏదైనా పెద్ద షెడ్డు నిర్మాణం చేసుకోవాలంటే 2, 3ప్లాట్‌లు కూడా తీసుకోవచ్చన్నారు. దానికి అనుగుణంగా యూనియన్ బ్యాంకు కూడా సిద్ధంగా ఉందన్నారు. నెల రోజుల్లో దీనికి ఒక కార్యాచరణ, కార్యరూపం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. గతంలో కొందరు ప్లాట్‌ల కోసం డబ్బులు కట్టి వెనక్కి తీసుకున్నారని, ప్రస్తుతం వారి ఆలోచనలు ఏవిధంగా ఉన్నాయో పరిగణనలోకి తీసుకుంటాం అన్నారు. మొత్తం మీద ఆటోనగర్ ఏర్పాటుతో చిలకలూరిపేటను ప్రత్యేక స్థానంలో నిలబెట్టడమే తమ లక్ష్యమన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. తాగునీటి అవసరాల దృష్ట్యా ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే సాగర్ కుడి కాల్వ ద్వారా 5 టీఎంసీలను విడుదల చేయాలని ఆదేశించారని ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేట చెరువులను పరిశీలించిన తర్వాత ఇదే విషయమై నిన్న జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కార్యదర్శి సాయిప్రసాద్‌తో మాట్లాడినట్లు చెప్పారు. బుధవారం సాగర్ కుడి కాల్వ ద్వారా నీటిని విడుదల చేస్తారని, సోమ లేదా మంగళవారానికి చిలకలూరిపేట చెరువుకు జలాలు చేరే అవకాశం ఉందన్నారు. దానికి తగిన విధంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించామన్నారు. నిన్న రాత్రి నుంచే పట్టణానికి నీటి సరఫరాను పెంచాలని సూచించామన్నారు. గత పాలకుల తప్పిదాల వల్లనే నెల రోజులుగా పట్టణ ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. రాబోయే 15 రోజుల తర్వాత చిలకలూరిపేట మంచినీటి సమస్య కూడా పరిష్కారం కాబోతుందన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షునిగా ఎలిగేటి అనిల్

అక్షర విజేత రాయికల్
రాయికల్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షునిగా ఎలిగే అనిల్ నుఈ రోజు జగిత్యాల జిల్లా బీ.ఆర్.స్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావా వసంతసురేశ్, మాజీ మార్కుఫైడ్ చైర్మన్ లోకా బాపురెడ్డిలతో కలిసి నియామక పత్రాన్ని అనిల్ కు అందజేశారు. అనంతరం పత్రికా సమావేశం నిర్వహించిన జిల్లా అధ్యక్షులు విద్యాసార రావు మాట్లాడుతూ అనిల్ గతంలో ఆరు సంవత్సరాలుగా రాయికల్ మండల బీ.ఆర్. స్ పార్టీ యూత్ అధ్యక్షునిగా పార్టీకి సేవాలందించారు. ప్రస్తుతం అతని సతీమణి బీఆరెస్ పార్టీ తరుపున కౌన్సిలర్ గా సేవలు అందిస్తుండడంతో పార్టీ గుర్తించి పట్టణ పార్టీ బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పై పోరాటం చేస్తూనే పార్టీ కోసం కష్టపడతానని ఎలాంటి వ్యక్తిగత విషయాల జోలికి పోకుండా ఖచ్చితమైన ప్రతిపక్ష పాత్రను బీఅరెస్ కార్యకర్తలతో కలిసి పోషిస్తామని తెలిపారు. నా నియామకానికి కృషి చేసిన జిల్లా పార్టీ చైర్మన్ విద్యాసాగర్ రావు, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జిల్లా పార్టీ చైర్మన్ విద్యాసాగర్ రావు, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వసంతసురేశ్,ఎమ్మెల్సీ రమణ,లోక బాపురెడ్డి,రాయికల్ పట్టణ కౌన్సిలర్లకు,నాయకులకు ముఖ్యంగా ఈ స్థాయిలో ఉండటానికి కారణమైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు.

